సాక్షి 24|7

విజయనగరం

శుక్రవారం 5-1-2018

బలిజిపేట మండలం అరసాడలో సమస్యలు తెలియజేసేందుకు వస్తున్న స్థానిక నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు



మూడో రోజూ అదే తీరు!

మూడో రోజూ నిరసనలు... నిలదీతలు కొనసాగాయి. ప్రసంగాలు... వినతులకే పరిమితమవుతున్న సభల తీరుతో జనం విసిగెత్తిపోతున్నారు. ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే సమాధానాలు చెప్పలేని అధికారులు అర్ధంతరంగానే ముగించేస్తున్నారు. కొన్ని చోట్ల పోలీసులు సైతం సమస్యలు చెప్పేవారిని నెట్టేస్తూ కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు. పదవుల్లో లేకున్నా... అధికార పార్టీకి చెందిన నాయకులే సభలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమిస్తున్నారు.

- 2లో

సీఎం సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

- 7లో

గొల్లాది వద్ద వంతెన నిర్మించాల్సిన ప్రదేశమిదే!




ఆ హామీల మాటేమిటి సారూ...

పాలకులంటే మాటతప్పకూడదు... మడమ తిప్పకూడదు. ఇచ్చిన హామీని అమలు చేసేంతవరకూ ఉడుం పట్టు వీడకూడదు. మన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకూ ఏడుసార్లు వచ్చారు. ఆ స్థాయి నాయకుడొస్తే ఏమైనా హామీలిస్తారని అంతా భావిస్తారు. ఈయనా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. హామీలైతే ఇస్తున్నారుగానీ... అమలు చేయడంలో మాత్రం విఫలమవుతున్నారు. అరకొరగా అమలు చేసినవి ఆయన స్థాయిలో జరగాల్సినవి కానేకావు. మళ్లీ జన్మభూమి సభల పేరుతో జిల్లాకు వస్తున్న ఆయనకు పాత హామీలు ఒక్కసారి గుర్తు చేయడం మన కర్తవ్యం.

- నేడు జిల్లాకు రానున్న సీఎం చంద్రబాబు
- బొబ్బిలిలో 'జన్మభూమి-మాఊరు'కు హాజరు
- ఇప్పటివరకూ సీఎం హోదాలో ఏడుసార్లు సందర్శన
- ఎప్పుడొచ్చినా ఏదో ఒక హామీ
- సగమైనా నెరవేర్చని టీడీపీ అధినేత

- 2లో




సీఎం చంద్రబాబు పర్యటన ఇలా...

బొబ్బిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం బొబ్బిలిలోని సంస్థానం ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో పాల్గొంటారు. ఆయన పర్యటన వివరాలను పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తూముల భాస్కరరావు తెలిపారు.

- మధ్యాహ్నం 1.50 గంటలకు గ్రోత్ సెంటర్‌లోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.
- మధ్యాహ్నం 2 గంటలకు రోడ్డు మార్గం ద్వారా సంస్థానం ఉన్నత పాఠశాల గ్రౌండుకు చేరుకుంటారు.
- సాయంత్రం 4.30గంటలవరకూ అక్కడ ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాలు, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ, గ్రామ సభ నిర్వహణ, వినతుల స్వీకరణ వంటివి చేపడతారు.- 4.40 గంటలకు రోడ్డు మార్గం ద్వారా గ్రోత్‌సెంటర్‌కు బయలు దేరుతారు.
- సాయంత్రం 4.45 గంటలకు హెలీకాప్టర్‌లో బయలు దేరుతారు.

ఒకే జిల్లా అయినా రెండు వేర్వేరు సర్కిళ్లలో ఇరిగేషన్ డివిజన్లు



మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పాలనలో సౌలభ్యం కోసం ఎన్నో సంస్కరణలు వస్తున్నాయి. అవసరమైన చోట ఉద్యమాలు నడుస్తున్నాయి. నీటిపారుదల డివిజన్లు ఒకే గొడుగుకిందకు వచ్చే విషయంలో జిల్లా నాయకుల్లో చలనం రావట్లేదు. ఇరిగేషన్ సర్కిల్‌కోసం పక్క జిల్లా నాయకులు ఓ ఉద్యమంలా పోరాడి సాధించుకోగా... విజయనగరం జిల్లాలో మాత్రం అంతగా బాధ్యత తీసుకునే నాయకుడు కరువయ్యాడు. అందుకే ఇప్పటికీ విజయనగరం డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి విశాఖ వెళ్లాల్సి వస్తోంది.

- విజయనగరం ఇరిగేషన్ సర్కిల్ ఏర్పాటులో నేతల విఫలం
- ఒకే గొడుగు కిందకు రాని నీటి పారుదల శాఖ డివిజన్లు
- జెడ్పీ సమావేశంలో తీర్మానించినా పట్టించుకోని పాలకులు
- పక్క జిల్లాలో సాధించినా... మనవారికెందుకో ఉదాసీనత
- ఇబ్బందికరంగా ప్రగతి పర్యవేక్షణ

వారికి సాధ్యం..
మనకు అసాధ్యమా...

విజయనగరం గంటస్తంభం:

విజయనగరం నీటిపారుదల శాఖలో వింత పరిస్థితి ఉంది. జిల్లాలో ఉన్న నీటిపారుదలశాఖ అంతా ఒకే గొడుగు కింద లేదు. మధ్య, చిన్ననీటిపారుదలశాఖ విషయానికొస్తే విజయనగరం, పార్వతీపురం డివిజన్లున్నాయి. ఇందులో విజయనగరం డివిజన్ విశాఖపట్నం సర్కిల్ పరిధిలో ఉంది. ఈ సర్కిల్‌లో పనుల్ని విశాఖపట్నం ఎస్ఈ పర్యవేక్షిస్తున్నారు. జిల్లాకు సంబంధించి బొబ్బిలిలో సర్కిల్ కార్యాలయం ఉన్నా విజయనగరం డివిజన్‌ను

- మిగతా 2వపేజీలో ▶

వారికి సాధ్యం.. మనకు అసాధ్యమా...

▶ మొదటి పేజీ తరువాయి

అందులోకి తీసుకురాలేదు. కేవలం బొబ్బిలి డివిజన్‌తోపాటు శ్రీకాకుళం డివిజన్ అందులో ఉండేది.

గత కలెక్టర్ చొరవ తీసుకున్నా...

జిల్లా శాఖలు రెండు సర్కిళ్ల పరిధిలో ఉండటం అధికారులకు ఇబ్బంది కలిగిస్తోంది. అంతేగాదు విజయనగరం డివిజన్‌కు చెందిన రైతులు విశాఖపట్నం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. నీటిపారుదల వనరుల అభివృద్ధి విషయంలోనూ స్పష్టత లేకపోతోంది. రెండు డివిజన్లకు సంబంధించి ఇద్దరు ఈఈలతో పాటు ఇద్దరు ఎస్‌ఈలను అడిగితేగానీ కుదరని పరిస్థితి. దీనివల్ల ప్రగతి కొంతవరకు కుంటుపడుతోందని భావించిన గత కలెక్టర్ ఎం.ఎం.నాయక్ రెండు డివిజన్లను ఒక సర్కిల్ పరిధిలోకి తీసుకురావాలని, ఇందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు సిఫార్సు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బొబ్బిలిలో ఉన్న ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం విజయనగరానికి మార్చాలని కోరారు. దీనిపై జెడ్పీ సమావేశంలో చర్చ జరిగింది. అప్పుడు విజయనగరంలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించి ప్రభుత్వానికి పంపించారు.

స్పందన కరువు

జెడ్పీ సమావేశంలో చేసిన తీర్మానానికి ఉన్నతాధికారుల నుంచి స్పందన కానరాలేదు. దీనిపై ఒక ఎమ్మెల్సీగానీ, ఎమ్మెల్యేగానీ ప్రయత్నించనూ లేదు. కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు ఈ విషయంపై పెద్దగా దృష్టిసారించ లేదు. రాష్ట్ర గనులశాఖ మంత్రి బొబ్బిలికి చెందిన వ్యక్తి కావడంతో ప్రాంతీయ అభిమానంతో ఆ విషయం ప్రస్తావించడం లేదు. బొబ్బిలి సర్కిల్‌లో ఉన్న శ్రీకాకుళం డివిజన్ విడదీసి ప్రత్యేకంగా ఒక సర్కిల్‌ను అక్కడ ఏర్పాటు చేసుకునేలా ఆ జిల్లా నేతలు ప్రయత్నించి ఏర్పాటు చేయించుకున్నారు. మన నేతలు ఆ స్థాయిలో ప్రయత్నించకపోవడంతో విజయనగరం సర్కిల్ కార్యాలయం ఏర్పాటు జరగదేమోనన్న సందేహం వ్యక్తమవుతోంది. ఒకవేళ ఏర్పాటు కాకపోతే మాత్రం రైతులకు ఇప్పుడున్న ఇబ్బందులు అలాగే ఉంటాయి.

మూడో రోజూ అదే తీరు!

- జన్మభూమి సభల్లో కొనసాగుతున్న నిలదీతలు
- సమాధానం చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్న అధికారులు
- పలు చోట్ల ప్రశ్నిస్తున్నవారిని నెట్టేస్తున్న పోలీసులు
- పాలకుల తీరుతో విసిగెత్తిపోతున్న జనం
- ప్రసంగాలు... వినతులకే పరిమితమవుతున్న సభలు



చీడివలసలో చెవిలో పూలు పెట్టి నిరసన తెలుపుతున్న రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ద్వారపూడిలో వాదులాడుకుంటున్న ఇరువర్గాల నాయకులు

విజయనగరం గంటస్తంభం:

జన్మభూమి కార్యక్రమంలో నిలదీతలు, నిరసనల పర్వం కొనసాగుతోంది. మూడోరోజైన గురువారం కూడా గ్రామసభల్లో అధికారులను జనం నిలదీశారు. నాలుగు విడతల్లో ఏం చేశారో చెప్పాలని కొన్నిచోట్ల అడిగితే... సమస్యలు పరిష్కారం కావడం లేదని మరికొన్ని చోట్ల ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందడంలేదని కొందరు మండిపడ్డారు.

జనం నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. సమస్యలకు ప్రభుత్వస్థాయిలో పరిష్కారం లభించకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి సర్కారు తీరుపై సాలూరు ఎమ్మెల్యే మండిపాటు సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర గ్రామసభలోనే ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గడచిన నాలుగేళ్లుగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన వినతులకు పరిష్కారం లభించకపోవడంపై మండిపడ్డారు. ఇక పార్వతీపురంలో జన్మభూమి ప్రత్యేకాధికారినే స్థానికులు నిలదీయడం విశేషం.

జనస్పందన అంతంతమాత్రమే...

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాలు, పురపాలక సంఘాల్లో గురువారం సభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన శుక్రవారం ఉండడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్‌తోపాటు పలు మండలాల్లో ప్రత్యేకాధికారులు సైతం గ్రామసభలకు హాజరు కాలేదు. దీంతో సభలు కాస్తా వెలితిగా కనిపించాయి. జనం నుంచి కూడా ఆశించిన స్పందన లేదు. ఎక్కడా 100కు దాటి జనం రాలేదు. కొన్ని చోట్ల 20 నుంచి 30మందే హాజరు కావడం విశేషం.

- కొత్తవలస మండలం చీడివలస గ్రామసభలో రుణమాఫీ జరగనందుకు నిరసనగా చెవిలో పువ్వులు పెట్టుకుని రైతులు వినూత్న నిరసన తెలిపారు. ● దత్తిరాజేరు మండలం కె.కృష్ణాపురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకురాలు పడాల అరుణ పాల్గొని సభ నిర్వహించడం చర్చనీయాంశమైంది.
- పార్వతీపురం నాల్గోవార్డులో జరిగిన గ్రామసభలో సమస్యలపై స్థానికలు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి సాంబశివరావు సభలో ఉండగానే పింఛన్లు, రేషన్‌కార్డులు అందలేదని జనం మండిపడ్డారు. ఇతర సమస్యలపైనా ప్రశ్నించారు. బలిజిపేట మండలం అరసాడలో సమస్యలు ప్రస్తావించేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు బయటకు పంపించేశారు.
- విజయనగరం పురపాలక సంఘం ఐదో వార్డులో జరిగిన కార్యక్రమంలో దళితవాడలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు అధికారులను నిలదీశారు. కేంద్రమంత్రి అశోక్ దత్తత గ్రామమైన ద్వారపూడిలో తెలుగుదేశం కార్యకర్తలు బాహాబాహీకి దిగడంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.
- గజపతినగరం మండలం సాలిపేటలో గడచిన నాలుగు విడతలుగా ఇచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపి అప్పుడు గ్రామసభ నిర్వహించాలని మాజీ సర్పంచి నాయుడు, పలువురు వ్యక్తులు నిలదీశారు. అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.
- కురుపాం నీలకంఠాపురం, వలసబల్లేరులో జరగాల్సి న జన్మభూమి కార్యక్రమాన్ని మంత్రి వస్తారని రస్తాకుంటు బాయికి మార్చారు. దీంతో ఆ రెండు గ్రామాల్లో సభలకు హాజరైన జనం నిరాశ చెందారు.

ఆ హామీల మాటేమిటి సారూ...

సాక్షి ప్రతినిధి, విజయనగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నప్పుడల్లా ప్రజల్లో ఆశలు చిగురించడం సహజం. వచ్చిన ప్రతిసారీ హామీలివ్వడం... కొన్నింటినే అమలు చేసి చేతులు దులిపేసుకోవడం చంద్రబాబుకు పరిపాటిగా మారింది. విజయనగరం జిల్లాకు ఏడు సార్లు వచ్చిన సీఎం ఇప్పటివరకూ అనేక హామీలు ఇచ్చారు. వాటిలో దాదాపు 30 ప్రధాన హామీలుండగా అందులో సగం పెండింగ్‌లోనే ఉన్నాయి. నెరవేర్చిన హామీలు కూడా స్థానిక నాయకులస్థాయిలోనివేనని స్థానికులు అంటున్నారు. తాజాగా జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు జిల్లాలోని బొబ్బిలి ప్రాంతానికి శుక్రవారం వస్తున్నారు. మరి వాటిగురించి ఏమంటారో...

- గజపతినగరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదు. దీనికి సంబంధించిన పనులు అంగుళం కూడా ముందుకు కదలలేదు.
- గుజ్జంగి వలసలో ఆధునిక జిమ్ ఏర్పాటు. వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన కొండవెలగాడ గ్రామంలో వెయిట్ లిఫ్టింగ్ ఆకాడమీ నేటికీ అమలు కాలేదు.
- గుర్ల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, 30 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తామని ఇచ్చిన హామీకి అతీగతీ లేదు.
- గరుగుబిల్లి మండలం ఉల్లిభద్రలో సింగిల్ విలేజ్ స్కీం కింద తాగునీటి పైలట్ ప్రాజెక్టు స్కీం మంజూరు చేస్తామన్నా... అదీ గాలిలోనే ఉంది.



విజ్జీ స్టేడియం

- బొబ్బిలి పరిసర ప్రాంతాల్లోని 8 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆధునీకీకరించేందుకు రూ. 30 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ హామీ ఏమయిందో ఆయనకే తెలియాలి. ● కొత్తవలసలో రైతు బజార్ నిర్మిస్తామని... పెందుర్తి–అరకు రోడ్డును విజయనగరం మీదుగా నాలుగు లేన్ల రోడ్డుగా తీర్చిదిద్దుతామని ప్రకటించినా దాని సంగతి మరచిపోయారు. ● గజపతినగరం ప్రాంతంలో గోస్తనీ–చంపావతి నదులతో పాటు నాగావళి–వేగావతి నదుల అనుసంధానం అమలు చేస్తామని, పనులు త్వరలోనే ప్రారంభిస్తామనీ ప్రకటించారు. కానీ దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికేదీ కానరాలేదు. ● వెంగళరాయ సాగర్, వట్టిగెడ్డ, పెదంకలాం ఆనకట్టలను ఆధునీకీకరించేందుకు రూ. 120 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ అవి మరమ్మతులకోసం ఎదురు చూస్తున్నాయి. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ● చీపురుపల్లి పర్యటనకు వచ్చినపుడు ఆ నియోజకవర్గంలో వెటర్నరీ కళాశాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

తీరని సమస్యలెన్నో...

హామీల మాట అటుంచితే జిల్లాలో అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి. ఎన్నిసార్లు వచ్చినా... వాటి గురించి ఏనాడూ పట్టించుకునే సాహసం చేయడం లేదు. ఈసారైనా వాటి గురించి ప్రస్తావిస్తారనీ... వాటిపై కరుణ చూపుతారనీ... జిల్లావాసులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ● తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో 60శాతం, తర్వాత గత ప్రభుత్వం హయాంలో 20శాతం పనులు జరిగాయి. మిగిలిన 10శాతం పనులు చేయకుండానే నీరు విడుదల చేసిన ప్రభుత్వం అంతా తాము చేసినట్లు చెప్పుకుంటోంది. ఆ మిగిలిన పదిశాతం పనులు నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్నాయి. ● తారకరామతీర్థసాగర్ పనులు అలాగే వదిలేశారు. నాలుగేళ్లలో కేవలం 10శాతం పనులు చేయడంతో ఇంకా 60శాతం పనులు



జంఝావతి

పెండింగ్‌లోనే ఉన్నాయి. అయినా ప్రభుత్వం చొరవ చూపడం లేదు. ● జంఝావతి ప్రాజెక్టుకు సంబంధించి ఒడిశాతో ఉన్న అంతరాష్ట్ర వివాదం పరిష్కరించలేకపోతున్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం దీనిపై కేంద్రం వద్ద పంచాయితీ పెట్టిన సందర్భం లేకపోవడం విశేషం.

- గిరిజన యూనివర్శిటీకి సంబంధించి భూసేకరణ జరిగినా మిగతా పనులేవీ జరగలేదు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే గిరిజన యూనివర్సటీ క్లాసులు ప్రారంభమవుతాయని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేయలేదు.
- పెదమానాపురం, పార్వతీపురం, భీమసింగి, కొత్తవలస రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ● జిల్లాకు నాలుగేళ్లలో కొత్త పరిశ్రమలు రాకపోగా ఈస్టుకోస్టు, అరుణా, శ్రీనివాస జ్యూట్ మిల్లులు మూతపడ్డంతో కార్మికులు వీధిన పడ్డారు. ఈ సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పినా ఇంతవరకు తెరుచుకోలేదు.
- భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం రైతుల వద్ద భూములు తీసుకున్నా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. ఇందుకు సంబంధించిన టెండర్లు ఖరారు కాలేదు.
- బొబ్బిలి, నెల్లిమర్ల, విజయనగరం, కొత్తవలస, సాలూరులో ఏపీఐఐసీ ద్వారా స్థలాలు కొనుగోలు చేశారు. కానీ పరిశ్రమలు నెలకొల్పలేదు. ● విజయనగరంలో మామిడియార్డు ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇంతవరకు అమలు జరగలేదు.
- బొబ్బిలి మండలం పెంట, భోజరాజపురం వద్ద నదులపై వంతెనలు నిర్మించాల్సిన ఉన్నా నిర్మించలేదు.
- విజయనగరం విజ్జీ స్టేడియంలో రూ.50లక్షలతో రీజనల్ స్పోర్ట్సు స్కూల్ మంజూరైనా ఇంతవరకు ప్రారంభం కాలేదు.

■ రాజు... మంత్రి!



ఆయనో మంత్రి.. ఈయనో మంత్రి..అయితేనేం ఇద్దరిలోనూ చాలా సారూప్యం కనిపిస్తోంది. ఒకరు పక్క జిల్లా మంత్రైనా మన జిల్లాలో చక్రం తిప్పుతుంటే.. మరొకరు జిల్లా మంత్రైనా ఆయన ముందు చేతులు కట్టుకుని నిలబడి ఉన్నారు. ఈ ఫొటోలో కనిపిస్తున్నది ఆ దృశ్యమే. సీఎం చంద్రబాబు జిల్లాకు రానుండటంతో ఆయన పర్యటన ఏర్పాట్లను ఆర్‌ఎస్‌ఆర్‌కె కళాశాల మైదానంలో మంత్రులు గంటా శ్రీనివాసరావు, ఆర్‌వీఎస్‌కె రంగారావు, ఇతర ప్రజాప్రతినిధులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష కూడా జరిపారు. ఆ సమయంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గంటా శ్రీనివాసరావు కుర్చీలో దర్జాగా కూర్చొని ఉండగా జిల్లాకు చెందిన మంత్రి సుజయ్ ఆయన పక్కన నిలబడి ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూపిస వారంతా ఇదేం పరిస్థితి అని ముక్కున వేలేసుకున్నారు.

– సాక్షిప్రతినిధి, విజయనగరం

హత్యాయత్నం కేసులో భర్త అరెస్టు


అరెస్టయిన భీమరాజు

పార్వతీపురం టౌన్: భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడిన భర్తను అరెస్టు చేసినట్టు పట్టణ ఎస్ఐ ఎం.రాజేష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ రాత్రి ఒకటో వార్డు గాదీ వీధికి చెందిన పరిమిక భీమరాజు(భీమ) తన భార్య సుభద్రపై అనుమానంతో పెట్రోల్ పోసి నిప్పటించాడని, ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమరాజుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆమె ప్రస్తుతం పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. భీమరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామని ఎస్ఐ తెలిపారు.

17 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

విజయనగరం గంటస్తంభం: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 17బస్తాల బియ్యాన్ని విజయనగరం శివారులో వీటీ అగ్రహారం వద్ద గురువారం పోలీసులు పట్టుకున్నారు. అక్కడ వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు తనిఖీ చేయగా ఆటోలో 8.5క్వింటాళ్ల బియ్యం ఆటోలో ఉన్నాయి. ఈ బియ్యం గురించి ఆటో డ్రైవరును పోలీసులు ప్రశ్నించారు. రాజు అనే వ్యాపారి వద్ద కొనుగోలు చేశామని డ్రైవరు చెప్పగా రశీదులు చూపాలన్నారు. రశీదులు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని విజయనగరం సీఎస్‌డీటీ రమణరాజుకు అప్పగించారు.

ముగ్గురి దుర్మరణం

పార్వతీపురం/ఎల్.కోట/దత్తిరాజేరు: జిల్లాలో వేర్వేరు సంఘటనలో గురువారం ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే....

లారీ నుంచి జారిపడి గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే...సీతానగరం మండలం మరిపివలస గ్రామానికి చెందిన కలమట వేణు (48) మరిపివలస సహకార సొసైటీ గోదాం వద్ద గోనె సంచులు బేళ్లను బుధవారం అన్‌లోడ్ చేశాడు. పూర్తిగా బేళ్లను దించిన తరువాత లారీ నుంచి కిందికి దిగే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయాడు. ఈ సంఘటనలో తల లోపల భాగంలో బలమైన గాయమైంది. క్షతగాత్రుడిని పార్వతీపురంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యసేవలు అందించారు.

అనంతరం రాత్రికి ఇంటికి తీసుకువెళ్లగా వేణు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో గురువారం ఉదయం పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వైద్యసేవలు అందిస్తుండగానే మృతి చెందాడు. మృతుడు నికి భార్య రాములమ్మ ఉంది. ఈ సంఘటనపై అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు వృద్ధురాలు...

లక్కవరపుకోట మండలంలోని కోనమసివానిపాలెం గ్రామానికి చెందిన ఐ.ఎరుకులమ్మ(75)ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని మృతి చెందినట్లు ఏఎస్ఐ యువరాజు గురువారం తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. బుధవారం రాత్రి తీవ్రంగా చలి వుండడంతో వృద్ధురాలు ఎరుకులమ్మ మంచం కింద నిప్పుల కుంపటి పెట్టుకొని పడుకోగా నిప్పులు మంచంపై వున్న బట్టలకు, ఆమె చీరకు అంటుకున్నాయి. దీంతో నిద్రమత్తులో వున్న ఎరుకులమ్మ తీవ్రంగా కాలిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమార్తె సోములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

దత్తిరాజేరు మండలంలోని కోమటిపల్లి విద్యత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో రామభద్రపురంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న వంగర గ్రామానికి చెందిన నాగూర్ ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇదే ప్రమాదంలో మరో ద్విచక్రవాహనదారుడైన గజపతినగరం మండలం మరుపల్లి గ్రామానికి చెందిన గెద్ద ఈశ్వరకుమార్(22) తీవ్రంగా గాయపడగా గజపతినగరం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

అక్కడ నుంచి విజయనగరం మహరాజా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందినట్టు పెదమానాపురం ఎస్ఐ నాయుడు తెలిపారు. ఈశ్వరకుమార్ గరివిడి మండలం వెదుళ్లవలసలో తాత గారింటి వద్ద చెల్లిని దించి పెదమానాపురంలో పెదనాన్న ఉండడంతో అక్కడకు వెళ్లొద్దామని బయలుదేరి ఇలా మృతి చెందాడు. ఈశ్వరకుమార్ ఇటీవలె పోలీసు ఉద్యోగానికి ఎంపికై ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహాలకు గురువారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

పాత నేరస్తుడు అరెస్టు


మాట్లాడుతున్న సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి, (వెనుక ముసుగులో నిందితుడు)

విజయనగరం టౌన్: పలు దొంగతనాల్లో కీలకపాత్ర పోషించిన పాత నేరస్తుడిని సీసీఎస్ పోలీసులు టెక్నాలజీ సాయంతో పట్టుకోగలిగారు. దీనికి సంబంధించి సీసీఎస్ డీఎస్పీ ఎఎస్.చక్రవర్తి గురువారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. 2012లో మెయిన్‌రోడ్డు, మినర్వా థియేటర్ పరిధిలో ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన తమిళనాడు మధుర వలంపట్టి గ్రామానికి చెందిన పాత నేరస్తుడు సెల్వం సురేష్ వేలిముద్రలు నేర స్థలంలో సేకరించినట్టు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన పాపిలైన్ పింగర్ ప్రింట్ ఐడెంటిపికేషన్ సిస్టమ్ ద్వారా నేర స్థలంలో ఏ చిన్న ఆధారాన్ని వదలకుండా పలు కోణాల్లో విశ్లేషించి, నిర్ధారించడంతో సెల్వంను బుధవారం రాత్రి టూటౌన్ పరిధిలో బాబామెట్ట వద్ద పక్కా సమాచారంతో అరెస్ట్ చేయగలిగామన్నారు. నిందితుడి నుంచి రూ.30వేలు, విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకున్నామన్నారు. కేసును చేధించడంలో టూటౌన్ సీఐ బివిజె.రాజు, ఎస్ఐ వి.అశోక్‌కుమార్, సీసీఎస్ ఎస్ఐలు వి.శ్రీనివాసరావు, ఎస్ఎస్.నాయుడు, సిబ్బంది తదితరులు తమ వంతు కృషి చేశారు.

పేకాట స్థావరంపై దాడి

భోగాపురం: మండలం సవరవిల్లి శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్ఐ తారకేశ్వరరావు సిబ్బందితో సహా గురువారం సాయంత్రం దాడి చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. వారి నుంచి రూ.1,70.440 నగదుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

హోటల్స్ ఫోన్ నంబర్స్

హోటల్ రవిరాజ్	:	08922-225326, 223338
హోటల్ వైట్ల	:	08922-272250, 272251
ఎస్‌వీఎన్ హోటల్	:	08922-277770
హోటల్ విజయనగర్	:	08922-223203
మారుతీ పర్ణశాల	:	08922-227779
కృష్ణాభవన్	:	08922-224509
హోటల్ పూర్ణిమ	:	08922 - 223345
మయూరా	:	08922 - 223345
హోటల్ బాలాజీ	:	08922229445, 233666
హోటల్ పీకాక్	:	08922 - 223355
సెంట్రల్ కేఫ్	:	08922 - 222265
శ్రీ లక్ష్మీవిలాస్	:	08922 - 223803
హోటల్ మారుతీ	:	08922 - 226345
హోటల్ బ్లూ ఎర్త్	:	08922 - 233099
మణీస్ కేఫ్	:	08922 - 223962

మిమ్స్ సమాచారం

- డాక్టర్ ఎన్.రవికుమార్-యూరాలజీ-ప్రతిరోజు అందుబాటులో ఉంటారు
- డాక్టర్ ఎం.శ్రీనివాసరావు-పీడియాట్రిక్ సర్జన్-ప్రతి శుక్రవారం
- డాక్టర్ జగన్నాథరాజు-కార్డియాలజీ-ప్రతి బుధవారం
- డాక్టర్ బి.అనిల్‌కుమార్-కార్డియాలజీ-ప్రతిరోజు అందుబాటులో ఉంటారు
- డాక్టర్ పి.శ్రీరామ్‌నవీన్-నెఫ్రాలజీ-ప్రతి గురువారం
- డాక్టర్ ఏ.కుమార్-నెఫ్రాలజీ- సోమ, బుధ, శుక్రవారాల్లో అందుబటులో ఉంటారు
- డాక్టర్ బి.దేవుదుబాబు-న్యూరోసర్జన్ ప్రతి రోజూ రోగులకు అందుబాటులో ఉంటారు.

నెల్లిమర్ల మిమ్స్‌లో చిన్నపిల్లల ప్రత్యేకసేవలు

సోమవారం-గుండెసంబంధిత వ్యాధులు(కార్డియాలజీ)
మంగళవారం- మూత్రసంబంధ వ్యాధులు(నెఫ్రాలజీ)
బుధవారం- నాడీసంబంధ వ్యాధులు(న్యూరాలజీ)
గురువారం - ఉదరసంబంధ వ్యాధులు(ఎండోక్రైనాలజీ)
శుక్రవారం- కాలేయసంబంధ వ్యాధులు(గ్యాస్ట్రోఎంటరాలజీ)
శనివారం-రక్తసంబంధ వ్యాధులు (హెమటాలజీ)

ఎమర్జెన్సీ సర్వీసస్

పోలీస్	100
అపదసమయంలో	108
బాలలసంరక్షణకోసం	1098
ఫైర్	101

అంబులెన్సుల నంబర్లు

కేంద్రాస్పత్రి	08922-222796
ఘోషా ఆస్పత్రి	08922-223206
పార్వతీపురం	
ఏరియా ఆస్పత్రి	08963-220295
తిరుమల ఆస్పత్రి	08922-275182

విజయనగరంలో ఫంక్షన్ హాల్స్ ఫోన్ నంబర్లు

మారుతీ రెసిడెన్సీ	08922 222834
శ్రీలక్ష్మీనారాయణ గార్డెన్ ఫంక్షన్ హాల్	9848683393
హోటల్ వైట్ల రెసిడెన్సీ	08922- 272250
హోటల్ మయూర	08922-235888
శ్రీబాలాజీ ఇంటర్నేషనల్	08922-233666
అనుప్రియ కల్యాణ మండపం	08922-226585
ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్	08922-277770
కాకతీయ ఫంక్షన్ హాల్	08922-235009
టీటీడీ కల్యాణ మండపం	8922- 222769
ఆర్.కె. ఫంక్షన్ హాల్	9959693355
ఐఎంఏ ఫంక్షన్ హాల్	8179408430
కానుకుర్తివారి సత్రం(లయన్స్ కమ్యూనిటీ హాల్)	08922-235168
నాయుడు ఫంక్షన్ హాల్	9440512342
పి.వి.జి.రాజు క్షత్రియ కల్యాణ మండపం	9703237479, (08922-232323)
మెసానిక్ టెంపుల్	08922-231746
రెవెన్యూ కల్యాణ మండపం	9985177387
లేడీస్ రిక్రియేషన్ క్లబ్	9492855531

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి. - నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
28.0°	16.0°

నేడు : తేలికపాటి గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం తాజాగా, పగలు ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 28డి. కనిష్టం: 17డి.

రేపు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం చలిగా, పగలు ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండ వచ్చు. గరిష్టం 29 డి. కనిష్టం: 16డి.

ఆదివారం: సన్నగా మంచు కురవొచ్చు. సూర్యప్రతాపం ఎక్కువగా ఉండి ఉదయం చలిగా, పగలు ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం:16డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	08922-221234
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు(బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 95	రూ. 160	రూ. 170

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	395–00
విజయనగరం	399–00
శ్రీకాకుళం	399–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,600
బంగారం (22సి. 10గ్రా)	28,050
వెండి కిలో	39,500

మీ కోసం

11న రుణమాఫీపై ఫిర్యాదుల స్వీకరణ

విజయనగరం గంటస్తంభం: ఈ నెల 11 జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు రుణమాఫీపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణకు ఓఎస్‌డీగా గన్నవరం రైతుసాధికార సంస్థ నుంచి ఎస్. సంజీవుడును ప్రభుత్వం నియమించిందని పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఫిర్యాదు చేసే రైతులు ఫిర్యాదు ప్రతితో పాటు ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ పుస్తకం తీసుకువెళ్లాలని సూచించారు.

'బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చొద్దు'

విజయనగరం టౌన్: రాష్ట్రంలో గల బోయ, వాల్మీకులను ఎస్టీలుగా చేర్చే బిల్లులను ఆమోదించవద్దని ఆదివాసీ హక్కుల సాధన ఐక్యకార్యాచరణ కమిటీ వైస్ ఛైర్మన్ ఆలుగు వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలనే ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని పరిగణలోనికి తీసుకోవద్దని పేర్కొన్నారు. ఈ విషయమై జాతీయ గిరిజన, తెలగ కమిషనర్, రాష్ట్రపతి,ఎంపీలకు వినతిపత్రాలు అందజేశామన్నారు. గిరిజనులకు న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	హెల్త్ ప్లస్
సా.04.30	హ్యాపీ జర్నీ
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్



హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

దళితవాడలంటే ఇంత నిర్లక్ష్యమా...!

- 5వ వార్డు జన్మభూమిలో అధికారులను నిలదీసిన స్థానికులు
- సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రశ్నల వర్షం
- పోలీసుల సమక్షంలో గ్రామ సభ కొనసాగింపు

విజయనగరం మున్సిపాలిటీ:

మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న జన్మభూమి– మా ఊరు గ్రామ సభల్లో నిలదీతల పర్వం కొనసాగుతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు విడతల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పట్టణంలోని 5వ వార్డులో జరిగిన కార్యక్రమానికి ఒక్కసారి కూడా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ హాజరుకాకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. దళితవాడలంటే అంత చిన్నచూపు తగదని హితవు పలుకుతున్నారు. గురువారం స్థానిక బూడివీధి రామమందిరం వద్ద ప్రత్యేకాధికారి, మున్సిపల్ డీఈ మత్స్యరాజు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి సభకు స్థానిక కౌన్సిలర్ పనస భీమారావు, పలు శాఖలకు చెందిన అధికారులు మినహా ప్రధాన అధికారులు, ముఖ్య నాయకులు గైర్హాజరయ్యారు. దీంతో సమస్యలు ఉన్నతాధికారులు, పాలకుల దృష్టికి తీసుకు వెళ్దామనుకున్న ప్రజలు ఉసూరుమన్నారు. హౌస్‌ఫర్ ఆల్, పింఛన్లు, మరుగుదొడ్ల మంజూరు, తదితర పథకాల అమలులో జరుగుతున్న అవినీతి, అర్హులకు జరుగుతున్న అన్యాయంపై నిలదీశారు.

దీంతో సభ రసాభాసగా మారడంతో ఎస్సై అశోక్‌కుమార్, సిబ్బంది కలుగజేసుకుని సర్దిజెప్పే ప్రయత్నం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 14, 25, 35 వార్డుల్లో.. మధ్యాహ్నం 6,16,26,36 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించగా.. పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పాల్గొని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిరాశతో వెనుదిరిగి..

ఇదిలా ఉండగా నాలుగేళ్లుగా పంఛన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఈ సారి కూడా నిరాశే ఎదురైంది. గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమంలో పింఛను మంజూరు చేస్తారన్న ఆశతో వచ్చిన చాలామంది ఊసురోమంటూ వెనుదిరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గానికి 2 వేల నూతన పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించగా.. వాటిని ఉగాది నాటికి అందజేస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ఈ సంక్రాంతి పండక్కైనా పింఛను డబ్బులు అందుకుని సంతోషంగా గడుపుదామనుకున్న వారి ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి.



మున్సిపాలిటీ: ఐదో వార్డులో అధికారులను నిలదీస్తున్న స్థానికులు

తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

- కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు దత్తత గ్రామంలో సంఘటన
- జారుకున్న టీడీపీ నాయకులు



ద్వారపూడిలో పోలీసులతో వాదులాడుతున్నతెలుగు తమ్ముళ్లు

విజయనగరం రూరల్: కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు దత్తత గ్రామమైన ద్వారపూడిలో తెలుగు తమ్ముళ్లు బాహాబాహీకి దిగారు. గొడవ ప్రారంభమవుతుందని ముందే ఊహించిన అధికార పార్టీ నేతలు అక్కడి నుండి వెళ్లిపోగానే తెలుగు తమ్ముళ్లు కొట్లాటకు దిగారు. పోలీసులు కలుగుజేసుకుని గొడవను సద్దుమణిగించినా ఇరువర్గాలకు చెందిన మహిళలు తీవ్రంగా ధూషించుకున్నారు. మండల పరిధిలోని ద్వారపూడిలో సర్పంచ్ వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి సభకు ఎమ్మెల్యే మీసాల గీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామంలో చాలామంది ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆర్డీఓ వెంకటమురళి స్పందిస్తూ అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం పింఛన్లు, సమస్యలపై గ్రామస్తులు నిలదీసే క్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు వెళ్లిపోయారు. అనంతరం అధికార పార్టీకి చెందిన ఇద్దరు పంచాయతీ వార్డు సభ్యులు పాత కక్షల నేపథ్యంలో గృహనిర్మాణ బిల్లుల మంజూరు ఆలస్యంతో సభలోనే తగవులాడుకుని ఒకరికొకరు కొట్టుకున్నారు. దీంతో వీరి మద్దతుదారులు, మహిళలు రెండు గ్రూపులుగా విడిపోయి వాదులాడుకున్నారు. అప్పటికే అధికారులు, నాయకులు వెళ్లిపోవడంతో పోలీసులు కలుగజేసుకుని ఇరువర్గాలను సముదాయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, ఆర్డీఓ వెంకటమురళి, ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు ఆల్తి ఈశ్వరమ్మ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొద్దుల నర్శింగరావు, మండల శాఖ అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చ గడ్డి పంపిణీ

జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో భాగంగా ద్వారపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మీసాల గీత పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ఆధ్వర్యంలో రైతులకు పచ్చ గడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు గుప్త, శ్రీనివాసరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుంకలాంలో...

మండల పరిధిలోని గుంకలాం గ్రామంలో మధ్యాహ్నం నిర్వహించిన జన్మభూమి పథకంలో ఆర్డీఓ వెంకటమురళి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల ఏడున పంచాయతీల్లో చేపట్టనున్న 5కే రన్‌లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, స్కాలర్‌షిప్పులు అందజేశారు . కార్యక్రమంలో తహసీల్దార్ గోవిందరావు, ఎంపీడీఓ ఎం. శ్రీరామ్మూర్తి, సర్పంచ్ కె.రమణమ్మ, మండలశాఖ అధికారులు, గ్రామస్తులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'దళితుల సంక్షేమం పట్టదు'

విజయనగరం పూల్‌బాగ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దళితుల సంక్షేమం పట్టదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గోకా రమేష్‌బాబు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరెస్సెస్ ఫాసిస్ట్ విధానాలకు మహారాష్ట్రలో జరుగుతున్న సంఘటనలే నిదర్శనమని పేర్కొన్నారు. భారతీయ సమాజంలో దళితులు అట్టడుగున ఉండాలన్నదే వాటి బీజేపీ, టీడీపీ లక్ష్యమని దుయ్యబట్టారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం దారుణమని చెప్పారు. విశాఖపట్నం దువ్వాడ ఎస్‌ఈజెడ్‌లో మూగ బాలికపై అత్యాచారం చేసిన మానవమృగాన్ని, వాడికి దన్నుగా నిలిచిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పింఛన్ల పంపిణీలో గందరగోళం

- సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు

విజయనగరం రూరల్: మండల పరిధిలోని జొన్నవలసలో గురువారం జరిగిన పింఛన్ల పంపిణీలో గందరగోళం నెలకొంది. పింఛన్లు అందుకోవడానికి ఉదయం ఆరు గంటలకే పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న లబ్ధిదారులకు మధ్యాహ్నం వరకు పింఛన్లు అందించకపోవడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. గ్రామానికి చెందిన వృద్ధురాలు దాసరి రాములమ్మ ఆకలితో సొమ్మసిల్లి పడిపోవడంతో కొద్దిసేపు హడావిడి నెలకొంది. వెంటనే తేరుకున్న గ్రామస్తులు రాములమ్మకు సపర్యలు చేసి వైద్యసేవలు అందించడంతో ఆమె తేరుకుంది.

మండిపాటు..

ఎటువంటి ఆసరా లేని నిరుపేదలైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. అయితే రోజుకు కనీసం పదిమందికి కూడా పింఛన్లు ఇవ్వకపోవడంతో చాలామంది రోజంతా పంచాయతీ కార్యాలయం వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోంది. దీంతో చాలా మంది అస్వస్థతకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పింఛన్లు తక్కువ వ్యవధిలో ఎక్కువ మంది అందించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శ్రీనివాసరావు, తదితరులు కోరుతున్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు రాములమ్మ

మహారాజా సంస్కృత కళాశాలలో స్వచ్ఛభారత్

విజయనగరం టౌన్: పట్టణంలోని మహారాజా సంస్కృత కళాశాలలో గురువారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. శతజయంతి మందిరం వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి మాట్లాడుతూ, సనాతన సంప్రదాయాలు ఫరిడవిల్లే కళాశాల శతజయంతి మందిరం వద్ద చెత్త, చెదారాలు పేరుకుపోవడంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అచ్చిరెడ్డి, పి.శ్రీను, మోహన్, దుర్గారావు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

గులాబీ సాగు.. లాభాలు బాగు

● ఏడాది పొడవునా గులాబీలకు డిమాండ్



సాగులో ఉన్న గులాబీ మొక్కలు

విజయనగరం ఫోర్ట్:

మహిళల్లో గులాబీలను ఇష్టపడని వారు ఉండరు. ఏడాది పొడవునా ఈ పూలకు చాలా డిమాండ్ ఎక్కువ. గులాబీల సాగు, వచ్చే లాభాలు, ఇతరత్రా విషయాల గురించి ఉద్యానవన శాఖ డీడీ లక్ష్మీనారాయణ వివరించారు. ఇంటి పెరట్లోనూ, ఇతర భూముల్లోనూ గులాబీల సాగు చేపట్టొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ పూల నుంచి పెద్ద ఎత్తున విలువైన సుగంధ ద్రవ్యాలను తీస్తారు. గులాబీ రేకుల నుంచి గుల్‌ఖండ్ తయారు చేస్తారు.

రకాలు..

హైబ్రీడ్‌టీస్, ఫ్లోరిబండాస్, మినియేచర్, పాలియాంతాస్, తీగ గులాబీలు అనే రకాలు ఉన్నాయి. జాతిని బట్టి రంగుల్లో పూలు పూస్తాయి.

నేలలు..

తేలికపాటి నేలలు అనుకూలం. నీరు ఇంకని నల్ల నేలలు అనుకూలం కాదు. సూర్యరశ్మి అధికంగా ఉన్న ప్రాంతాలు అనుకూలం. మొక్కలపై నీడ పడని ప్రదేశాలు ఎంచుకోవాలి. ఎక్కువగా నీడ ఉన్న ప్రదేశాల్లో గులాబీ పెంచితే తెగుళ్ల అధికమై దిగుబడి తగ్గిపోతుంది.

నాటే విధానం..

వివిధ గులాబీ మొక్కల కాండాలను సేకరించి 10 నుంచి 15 సెమీ ఎత్తు వరకు భూమిలో నాటుకోవాలి. నేల స్వభావాన్ని బట్టి ఒక్కో మొక్కను 75 నుంచి 120 సెంమీ ఎడంగా నాటుకోవాలి. ఎకరాకు 6 వేల నుంచి 7 వేల మొక్కలు అవసరం అవుతాయి.

నీటి యాజమాన్యం..

మొక్కలు నాటినప్పటి నుంచి లేలేత చిగుళ్లు వచ్చే వరకు తేలికపాటి నీటి తడులను ఇవ్వాలి. తర్వాత 10 రోజుల వ్యవధిలో నీటి తడులు ఇవ్వాలి. డ్రిప్ పద్ధతి ద్వారా అయితే నీటిని వంద శాతం ఆదా చేయొచ్చు.

కత్తిరింపులు..

మంచి దిగుబడి సాధించాలంటే గులాబీ మొక్కల్లో కత్తిరింపులు తప్పనిసరి. ఇవి కొత్త చిగుళ్లలోని అధిక పూలు పూస్తాయి.

ఎరువులు..

మొక్కల కొమ్మలను కత్తిరించిన అనంతరం ప్రతీ మొక్కకు 8 కిలోల పశువుల ఎరువు 5 కిలోల వేరుశనగ పిండి, వేప పిండి మిశ్రమాన్ని వేయాలి. అనంతరం 15 నుంచి 20 రోజుల్లో యూరియా, భాస్వరం, పొటాష్ ఎరువులను నిష్పత్తి ప్రకారం ఒక్కో చెట్టుకు 100 గ్రాముల చొప్పున రెండు, మూడు విడతలుగా వేయాలి. మాంగనీస్ సల్ఫేట్ 15 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 20 గ్రాములు, చీలేటెడ్ ఇనుము 10 గ్రాములు, బోరాక్స్ 5 గ్రాములు మిశ్రమాన్ని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయవచ్చు.

పూల దిగుబడి..

గులాబీ మొక్కలు నాటిన కొద్ది రోజులు నుంచి సుమారు 7 నుంచి 8 సంవత్సరాల వరకు పూల దిగుబడిని ఇస్తాయి. మూడేళ్లు కలిగిన ఒక మొక్క సుమారు 300 గులాబీలను ఇస్తుంది. వాణిజ్య పరంగా సాగు చేసే గులాబీలను సగం వరకు విచ్చుకున్నప్పుడు మాత్రమే కోయాలి.

పెంకు పురుగులు..

ఈ రకమైన పురుగులు రాత్రి పూట ఆకులపై దాడి చేసి ఆకులను తినేస్తాయి. వీటినివారణకు మాలాథియాన్ 5 శాతం పొడిని సాయంత్రం చల్లాలి.

పేను..

ఈ రకమైన పురుగులు దాడి వల్ల ఆకులు మొగ్గలు పూర్తిగా నల్లబడతాయి. వీటి నివారణకు డైమిథోయేట్ 2 ఎంఎల్ లేదా మోనోక్రోటోపాస్ 1.6 ఎంఎల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎర్రనల్లి..

వేడి ఎక్కువ ఉన్న సమయాల్లో ఎర్రనల్లి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల మొక్కల ఆకులు పూర్తిగా రాలిపోయి పూల దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు 3 గ్రాముల నీటిలో కరిగే గంధకాన్ని నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విజయనగరం ఫోర్ట్: గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ కమిషనర్ జి.శ్రీదేవి తెలిపారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆమె డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వైద్యాధికారులతో సమావేశమయ్యారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి నోడల్ అధికారిగా ప్రభుత్వం తనను నియమించినట్లు తెలిపారు. జన్మభూమిలో గర్భిణులు, బాలింతల ఆరోగ్యం గురించి తెలియజేస్తామని వివరించారు. గర్భం దాల్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాక్సిన్ తదితర విషయాలు గురించి చెబుతామన్నారు. తొలి కాన్పులో ఎక్కువగా మాత, శిశు మరణాలు సంభవిస్తున్నాయని, వాటి నివారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సి.పద్మజ, డీఎల్‌ఓ రవికుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవి

నాణ్యత లేని సరుకుల స్థానే కొత్త సరుకులు

● గోదాంను సందర్శించిన సివిల్ సప్లై జిల్లా మేనేజర్



సాక్షి ఎఫెక్ట్

బొబ్బిలి: చంద్రన్న సరుకులు నాణ్యమైనవే దిగుమతి చేసుకున్నామని, అందులో నాణ్యత లేనివి వస్తే మాకు ఫిర్యాదు చేయాలనీ సివిల్ సప్లై మేనేజర్ ఆర్‌ఎస్ రామచంద్రరావు తెలిపారు. గురువారం సాక్షి పత్రికలో ''కాలువలో చంద్రన్న సరుకులు'' అన్న శీర్షికన వార్త ప్రచురితమైన సంగతి తెల్సిందే.! ఈ వార్తకు స్పందించిన ఆయన ఇక్కడి జిల్లా మేనేజర్ రామచంద్రరావుకు వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. దీంతో ఆయన గురువారం బొబ్బిలి వచ్చి సివిల్ సప్లై ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందితో మాట్లాడారు. గోదాముల్లోని సరుకుల శాంపిళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన సాక్షితో మాట్లాడుతూ చంద్రన్న సరుకులు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోటు నుంచి వచ్చాయని, అందులో నాణ్యత బాగా లేకుంటే తిప్పి పంపిస్తున్నామన్నారు. వాటి స్థానంలో కొత్త సరుకులను తీసుకుని లబ్ధి దారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆయన వెంట సహాయ మేనేజర్లు ఎం.నాయక్, సుజన తదితరులున్నారు.

వ్యాసరచన పోటీలకు 250 మంది హాజరు



వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

విజయనగరం మున్సిపాలిటీ: ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ –105 ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వ్యాస రచన పోటీలకు స్పందన లభించింది. పట్టణంలోని గురజాడ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమంపై నిర్వహించిన ఈ పోటీల్లో 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు. ఫలితాలు శుక్రవారం ప్రకటిస్తామని గురుప్రసాద్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ సదస్సుల్లో నేలతల్లి పాట

గరుగుబిల్లి(కురుపాం): ప్రకృతి వ్యవసాయ సదస్సుల్లో జట్టు సంస్థ సంకలనం చేసిన 'నేలతల్లికి వందనం' పాట ప్రార్థనా గీతంగా స్థానం దక్కించుకుందని జట్టు ట్రస్ట్ డి.పారినాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 'బడి నుంచి పొలంబడి'కి వాచక రూపకల్పన చేసిన జట్టు ట్రస్టు స్థానిక రచయితలతో వర్క్‌షాప్‌ను నిర్వహించి ప్రకృతి వ్యవసాయం మీద మిత్ర, శత్రు కీటకాల మీద పాటలు తయారు చేసినట్లు పేర్కొన్నారు. దానిలో భాగంగా మెంటాడకు చెందిన ఉపాధ్యాయుడు పాయల మురళీకృష్ణ నేలతల్లికి వందనం పాటను అప్పట్లో రాసినట్లు వివరించారు. ఆ పాట వ్యవసాయ సదస్సుల్లో ప్రారంభానికి ముందు ప్రార్థనాగీతంగా ఆలపించాలని వ్యవసాయశాఖ నుంచి గుర్తింపు పొందిందన్నారు. పాటకు గుర్తింపు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

తీరు మారకుంటే...

- చర్యలు తప్పవు
- హౌసింగ్ డీఈపై కలెక్టర్ మండిపాటు
- సీఎం సభ అంటే తమాషాగా ఉందా!
- కలెక్టర్ రుసరుసలు



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

బొబ్బిలి రూరల్: బొబ్బిలిలో శుక్రవారం పర్యటించనున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఎవరికి అప్పగించిన పనిని వారు పూర్తి చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అధికారుల సమావేశంలో హౌసింగ్ డీఈ ఎవరని రెండుసార్లు పిలిచినా డీఈ శ్రీనివాసరావు స్పందించకపోవడంతో లేవండంటూ అనగానే లేచిన డీఈని ప్రొగ్రెస్ ఏంటని ప్రశ్నించారు. ఆయన సరిగా సమాధానం చెప్పకపోవడంతో రుసరుసలాడారు. సరిగా స్పందించని బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు, హౌసింగ్ డీఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం సభ అంటే తమాషాగా ఉందా! రాత్రి ఎనిమిది గంటలలోపు మీ రిజల్ట్ అంతా ఐటీడీఏ పీఓకు చూపి ఓకే చేయించుకోవాలని లేదంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీ వివరాలు, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లుపై కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమం శుక్రవారం ఉంటుందని ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి విద్యార్థులతో సీఎం ఇంటరాక్ట్ అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని డీఈఓ నాగమణికి సూచించారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ ట్రాఫిక్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని, అందరూ పాటించాలని సూచించారు. ఇతర పార్టీల వారు, ఇబ్బంది పెట్టేవారు సభకు రాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక అధికారులదేనని పేర్కొన్నారు. అనంతరం డీఎస్పీ సౌమ్యలత పార్కింగ్ వివరాల కాపీలు అందరికీ అందించి సూచనలు చేశారు. సమావేశంలో ఐటీడీఏ పీఓ లక్ష్మీషా, జేసీ–2 నాగేశ్వరరావు, ఆర్డీఓ సుదర్శనదొర తదితరులు పాల్గొన్నారు.

మార్చి 31లోగా లక్ష్యాలు చేరుకుంటాం : ఈఈ



మాట్లాడుతున్న పీఆర్ ఈఈ మూర్తి

బొబ్బిలి రూరల్: ఈ ఏడాది మార్చిలోగా డివిజన్‌లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేసి లక్ష్యాలను చేరుకుంటామని పంచాయతీరాజ్ ఈఈ వీఎస్ఎన్‌మూర్తి తెలిపారు. గురువారం పీఆర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ లక్ష్యం రూ.53.6కోట్లతో 160కిలోమీటర్ల రోడ్డు కాగా ఇప్పటివరకు 67.7కిలోమీటర్ల రోడ్లు వేశామని, 229 అంగన్‌వాడీ భవనాలు నిర్మించాల్సి ఉండగా 106పూర్తి చేసామని, మరో 50భవనాలు శ్లాబులు వేశామన్నారు. 203పంచాయతీభవనాలు నిర్మించాల్సి ఉండగా వీటిలో 42పెండింగ్ ఉన్నాయని, మరో 45భవనాలు మంజూరయ్యాయని తెలిపారు.రోడ్లు మంజూరు సులభం అయిందని, బిల్లులు పెండింగ్ సమస్య లేదన్నారు. సామూహిక మరుగుదొడ్లు 80 మంజూరు కాగా పని వత్తిడి వల్ల ప్రారంభించలేకపోయామన్నారు. ఆయనతో పాటు డీఈ శ్రీనివాసరావు ఉన్నారు.

సమయ పాలన పాటించండి

- జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీహరి



వన్‌స్టాప్ సెంటర్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న శ్రీహరి

విజయనగరం ఫోర్ట్: ఉద్యోగులు సమయపాలన పాటించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి అన్నారు. స్థానిక కేంద్రాస్పత్రిలో ఉన్న వన్‌స్టాప్ క్రైసిస్ సెంటర్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాజరు పట్టికను పరిశీలించారు. సిబ్బంది అందరు వచ్చారా లేదా అని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ విజయసాయిలక్ష్మిని అడిగారు. అందరు వచ్చారని ఆమె తెలిపారు. రక్షణ కోసం ఎవరైనా వచ్చారా అని అడిగారు. వచ్చిన వారి వివరాలను ఆమె కార్యదర్శికి చూపించారు. తర్వాత గృహహింస విభాగాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్రాస్పత్రి సూపరింటెండెంట్ కె.సీతారామరాజు, సోషల్ కౌన్సిలర్ జి.రజని తదితరులు పాల్గొన్నారు.

అధికార మదం!



ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ సమావేశం నిర్వహించుకున్న టీడీపీ నాయకులు

రామభద్రపురం: అధికార తెలుగుదేశం నాయకులు పరిపాలనా భవనమైన మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని తమ సొంత పార్టీ కార్యాలయంగా వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి జిల్లాకు శుక్రవారం రానున్న సందర్భంగా బొబ్బిలిలో ఏర్పాటు చేసే కార్యక్రమానికి సంబంధించి పార్టీ సన్నాహక సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. చంద్రబాబు సభకు ప్రజలను తరలించే విషయమై చర్చించారు. అనంతరం ఇదే సమావేశంలో చౌక ధరల దుకాణ డీలర్ల పోస్టులు తదితర అంశాలపై మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు, రొంపల్లి సర్పంచ్ ప్రతినిధి పువ్వల మురళీకృష్ణ గొడవ పడ్డారు. నువ్వెంతంటే నువ్వెంత అన్న స్థాయిలో దూషించుకున్నారు. కొట్టుకునేంత పని చేశారు. ఇదంతా చూసిన కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇది ఎంపీడీఓ కార్యాలయమా? పార్టీ కార్యాలయమా? అని చర్చించుకున్నారు.

నిధులివ్వకుంటే న్యాయ పోరాటం

- ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి



మాట్లాడుతున్న ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు

విజయనగరం మున్సిపాలిటీ: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రన్నబాట పేరిట గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లు, డ్రైన్‌లు, గ్రావెల్ రోడ్లకు చెల్లించాల్సిన బకాయి నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లు అత్యసవర సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయకపోవటంతో సర్పంచ్‌లు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఒక్క విజయగరం డివిజన్‌లో రూ8.20 కోట్లు నిధులు బకాయి ఉన్నట్లు పేర్కొన్నారు. పార్వతీపురం డివిజన్‌కు సంబంధించి రూ.9 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయని పేర్కొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తున్నా ప్రయోజనం లేకపోతుందని వాపోయారు. ఈ నెలాఖరులోగా బకాయిలు చెల్లించాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలతో పాటు న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, చాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కె.వెంకటరమణ, కొండపల్లి భాస్కరరావు, శివారం, చంద్రరావు, కె.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు



సభా ప్రాంగణం వద్ద మంత్రులు, అధికారులు

బొబ్బిలి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పాల్గొనే జన్మభూమి గ్రామ సభ ప్రాంగణం, స్థల పరిశీలనా కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, గనుల శాఖా మంత్రి ఆర్‌వీఎస్‌కే రంగారావు గురువారం పరిశీలించారు. మంత్రి సుజయ్ ఉదయం 11.30 గంటల సమయంలో పరిశీలించి సీఎం సెక్యూరిటీ డీఎస్పీతో మాట్లాడారు. కాన్వాయ్, సభ, స్టాల్స్ సందర్శనలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారన్న విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చారు. వారితో పాటు మంత్రి గంటా ఏర్పాట్లు పరిశీలించారు. అవసరమైన పలు సూచనలు, సలహాలను అందించారు. ఇరువురు మంత్రులు గ్రోత్ సెంటర్ లోని హెలీపాడ్‌ను, సభా స్థలిని, కాన్వాయ్ రూట్‌ను పరిశీలించారు.

ప్రజా సంక్షేమానికే జన్మభూమి

జన్మభూమి కార్యక్రమం రాజకీయ వేదిక కాదని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామసభల్లో సమస్యలు తెలుసుకుని చర్చించి పరిష్కారం చేస్తామన్నారు. మంత్రి సుజయ్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. ఎమ్మెల్యేలు మీసాల గీత, కోళ్ల లలితకుమారి, కేఏ నాయుడు, పతివాడ నారాయణ స్వామి నాయుడు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, పార్టీ నాయకులు తూముల భాస్కరరావు, కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్పీ జి పాలరాజు, డీఎస్పీ సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైల్లో మంటలు



గూడ్సు రైలులో మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కొత్తవలస: విశాఖపట్నం నుంచి విజయనగరం వైపు బొగ్గుతో వెళ్తున్న గూడ్సు రైలులో రెండుసార్లు అగ్ని ప్రమాదం సంభవించి మంటలు చెలరేగాయి. గురువారం ఉదయం 9 గంటలకు కంటకాపల్లి స్టేషన్‌కు వచ్చేసరికి బొగ్గులోడుతో ఉన్న బోగీల్లో నిప్పంటుకుని కాలటంతో రైల్వేస్టేషన్ మాస్టర్ అప్రమత్తమై కొత్తవలస అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దళాధిపతి తాతారావు తమ సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేశారు. ఇదే ట్రయిన్ మధ్యాహ్నం అలమండ చేరుకునే సరికి మరోక బోగికి నిప్పంటుకోవటంతో మళ్లీ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించటంతో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామభద్రపురం: మండలంలోని ఆరికతోట గ్రామానికి చెందిన చందాపు పైడితల్లి(45)చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు... గత నెల 28న ఆరికతోట గ్రామానికి చెందిన చందాపు పైడితల్లి తన ఆవును మేతకు వరి కుప్పల దగ్గరకు జాతీయ రహదారి పక్క నుంచి తీసుకువెళ్లే సమయంలో విజయనగరం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ వెనుక నుంచి ఢీకొంది. దీంతో పైడితల్లికి, ఆవుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పైడితల్లిని విజయనగరం తరలించగా మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని తెలిపారు. పైడితల్లి మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు పోలీసులు చెప్పారు.

ప్రజా సంకల్ప యాత్ర



ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్య

నవ వసంతం



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



అనుబంధం

కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు



పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

టీచర్‌పై సస్పెన్షన్ వేటు

విజయనగరంఅర్బన్: జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులపై విద్యాశాఖ సీరియస్‌గా స్పందిస్తోంది. బుధవారం గుర్లమండలం 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో పాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిపై తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదును డీఈఓ జి.నాగమణి గురువారం పరిశీలించి చర్యలను ప్రకటించారు. ఆ టీచర్ ఎస్‌వి.నర్సింహారావును విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం డీఈఓ ఓ ప్రకటన విడుదల చేశారు.

జీసీసీ కళాసీలకు ఉపాధి చూపించాలని వినతి

విజయనగరం పూల్‌బాగ్: జీసీసీ (గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ) కళాసీలకు ఉపాధి చూపించాలని సీఐటీయూ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జీసీసీ మేనేజర్ అశోక్‌కుమార్‌కు వినతి పత్రం అందించిన ఆయన మాట్లాడుతూ పట్టణంలో తోటపాలెంలో ఉన్న జీసీసీ సెంట్రల్ గోదాంలో సుమారు 40 మంది కళాసీలు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ గోదాంలు ప్రభుత్వానివన్నారు. వీటిలోకి సీతంపేట, జీఎల్‌పురం, సాలూరు, ఎస్.కోట, అరుకు, అనంతగిరి తదితర ఏజెన్సీల నుంచి నల్లమామిడి చెక్క, జీడిపిక్కలు, కాంబప్పు, ఇప్పపప్పు సరుకులు వచ్చేవని, వాటిని ఇక్కడ నిల్వ ఉంచి వ్యాపారం నిమిత్తం రాష్ట్ర మొత్తం మీద తరలించేవారని పేర్కొన్నారు. వీటిలో 40 మంది కళాసీలు జీవనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాలోని గోదాములను అద్దెకు తీసుకుని అక్కడికి సరుకులు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోందని, దీని వల్ల ఇక్కడికి సురుకు రాకుండా ఆగిపోతుందని, అప్పుడు 40 మంది కళాసీల కుటుంబాలు వీధిన పడతాయని పేర్కొన్నారు. మరోవైపు చివరన ఉన్న అనంతపురానికి సరుకులు తరలించడం వల్ల వాటిని తెచ్చుకుంటే రవాణా ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. ఇది అన్ని విషయాల్లోనూ జీసీసీని నష్టపరిచే చర్య అని వ్యాఖ్యానించారు. కావున జీసీసీని విజయనగరంలోనే కొనసాగించి, ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కె.సూర్యనారాయణ, బి.అచ్చన్న, బి.రమణ, కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

సీఎం సారూ..! ఏదీ రుణమాఫీ..?



రుణ ఉపశమన పత్రాలతో పల్లా సత్యం

బొబ్బిలి రూరల్: రుణమాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన ఉపశమన పత్రాల వల్ల మేలు జరగలేదని బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన పల్లా సత్యం అనే రైతు వాపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కు విశాఖ గ్రామీణ బ్యాంక్‌లో రూ.30 వేల అప్పు ఉంది. రుణమాఫీ జరిగినట్లు పేర్కొంటూ 2017 జూన్‌లో రుణ ఉపశమన పత్రం ఇచ్చారు. అది పట్టుకుని బ్యాంక్‌కు వెళితే తిప్పుతున్నారే తప్ప ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమిలో ప్రశ్నిస్తే ఏఓను పిలిచి అడిగారని, ఆయన తనకు న్యాయం చేస్తానని చెప్పారని పేర్కొన్నారు. అసలు ఈ రుణమాఫీ జరుగుతుందా..? ఆ పత్రాల వల్ల ఉపయోగం ఉందా..? లేకుంటే ఉత్తుత్తి పత్రాలేనా..? అని ఆయన ప్రశ్ని స్తున్నారు. ఇప్పుడేమో బ్యాంక్ వారు రూ.55 వేల అప్పు ఉంది, తీర్చాలి. లేకుంటే ఆస్తులు జప్తు చేస్తామని నోటీసులు పంపుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆకట్టుకున్న 'క్రియోటింగ్ రోబోస్' సదస్సు



రిసోర్స్ పర్సన్లను సత్కరిస్తున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ

విజయనగరంఅర్బన్: పట్టణంలోని సీతం ఇంజినీరింగ్ కళాశాలల్లో 'క్రియోటింగ్ రోబోస్' అనే అంశంపై గురువారం జరిగిన వర్క్‌షాప్ అందరిని ఆకట్టుకుంది. తొలుత ఈ వర్క్‌షాప్‌ను మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ ప్రారంభించారు. జపాన్ (హిరోషిమా)కు చెందిన రామ్‌తేజ్ టెక్నాలజీస్ సంస్థ నుంచి శ్రీహర్ష, జి.వెంకటరమణ వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. రామ్‌తేజ్ టెక్నాలజీస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.సన్యాసిరావు స్కైప్‌లో విద్యార్థులను ఉద్దేశించి హ్యూమనాయిడ్ అంశాలపై అవగాహన కలిగించారు. రోబోలు తయారు చేయడం, డిజైనింగ్, త్రీడీ ప్రింటింగ్, డిజైన్ సాఫ్ట్‌వేర్ తదితర అంశాలపై వివరించారు. అనంతరం రిసోర్స్ పర్సన్లను బొత్స ఝాన్సీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ శశిభూషణరావు, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

తగ్గడం లేదాయె..!



క్షయ నివారణ కేంద్రం

- తిరగబెడుతున్న క్షయ వ్యాధి
- మందులకు లొంగని వైనం
- జిల్లాలో ఎక్కువగా నమోదవుతున్న మొండిక్షయ కేసులు
- మృత్యువాత పడుతున్న జనం

2014 నుంచి 2017 వరకు నమోదైన మొండి క్షయ కేసుల సంఖ్య..

ఏడాది	కేసుల సంఖ్య
2014	39
2015	30
2016	52
2017	30 డిసెంబర్



క్షయ రోగులు వేసుకునే మందులు

విజయనగరం ఫోర్ట్: జిల్లాపై క్షయ వ్యాధి పంజా విసురుతోంది. ఒకప్పుడు టీబీ మందులు సులభంగానే క్షయ వ్యాధి నివారణ అయ్యేది. కానీ నేడు టీబీ మందులకు సైతం లక్ష్యపెట్టడం లేదు. వైద్యులు నిర్ధేశించిన ప్రకారమే వాడుతున్నప్పటికీ ఏమాత్రం తగ్గడం లేదు. వాస్తవానికి రెండు వారాలకు మించి దగ్గు ఉన్న వారికి కఫం పరీక్ష చేస్తారు. ఆ పరీక్షలో క్షయ వ్యాధి ఉన్నట్లు తేలితే రోగులకు డాట్స్ విధానం (ప్రత్యక్ష పర్యవేక్షణ)లో మందులు ఇచ్చేవారు. 6 నుంచి 8 నెలల పాటు మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోయేది. కానీ నాలుగేళ్లుగా క్షయ వ్యాధి మందులకు లొంగకుండా తిరగబెడుతుంది. 6 నెలలు మందులు వేస్తున్నా మొండికేస్తుంది.

ఇటీవల కాలంలో క్షయ వ్యాధి మందులకు లొంగకుండా రోగులను కబలిస్తోంది. అంతకుముందు తగ్గినట్లు కనిపించిన ఈ వ్యాధి నాలుగేళ్లుగా రోగులను అవస్థలు పాల్జేస్తూ మొండి క్షయగా రూపాంతరం చెందింది. దీంతో జిల్లాలో క్షయ అనే పేరు వినిపిస్తేనే రోగులు హడలిపోతున్నారు. మొండిక్షయ బారిన పడిన చాలా మంది రోగుల్లో ఇప్పటికే పెద్దమొత్తంలో చనిపోయారు.

రోగులను గుర్తించేదిలా..

టీబీ మందులు వాడినా క్షయ వ్యాధి తగ్గని వారిని, టీబీ, హెచ్ఐవీ రెండు వ్యాధులు ఉన్నవారికి, పూర్తి కాలం మందులు వాడినా క్షయ వ్యాధి తిరగబెట్టిన వారిని మొండిక్షయ అనుమానితులుగా గుర్తించి వారి నుంచి శాంపిళ్లు తీసి సీబీనాట్‌లో పరీక్షించి నిర్ధారిస్తారు. మొండి క్షయ వ్యాధిగ్రస్తులకు రేండేళ్ల పాటు మందులు అందించి చికిత్స చేస్తారు.

పెరుగుతున్నారు..

ఇటీవల కాలంలో మొండిక్షయ రోగులు పెరుగుతున్నారు. మందులు సక్రమంగా వాడకపోవడం వల్లే మొండిక్షయగా మారుతోంది.

– జె.రవికుమార్, డీటీసీఓ.

పెరుగుతున్న కేసులు..

గతంలో 6 నెలల పాటు మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గేపోయేది. మొండిక్షయ రోగులు ఒకరు, ఇద్దరు ఉండేవారు. కానీ వీరి సంఖ్య ఇప్పుడు అధికమైంది. గత నాలుగేళ్ల కాలంలో 151 మొండి క్షయ కేసులు నమోదయ్యాయి. క్షయ వ్యాధి డాట్స్ చికిత్సకు లక్ష్యపెట్టక పోవడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. మరీ ముఖ్యంగా మొండి క్షయ రోగుల సంఖ్య క్రమేపీ పెరగుతుండడంతో రోగులు క్షయ అంటేనే హడలిపోతున్నారు.

మృత్యువాత పడుతున్న రోగులు..

మొండిక్షయ రోగుల్లో చాలా మంది మృత్యువాత పడుతున్నారు. 2015 నుంచి 2017 వరకు 16 మంది మొండి క్షయ రోగులు మృత్యువాత పడ్డారు. క్షయవ్యాధి సోకిన తర్వాత మందులు సక్రమంగా వాడకపోవడం వల్ల మొండిక్షయగా మారుతున్నట్టు తెలుస్తుంది.

మొండి క్షయకు ఇచ్చే మందులు..

పైరజనమైడ్ మాత్రలు 6 నెలలు వాడాలి. కెనామైసిన్ ఇంజిక్షన్లు 6 నెలలు వాడాలి. ఇతంబుటల్, ఇతనోమైడ్, సైక్లోసెరిన్, లినోప్లాక్సిన్, సైరడాక్సిన్ మాత్రలు రెండేళ్లు వాడాలి. ఈ మందులు అన్నీ రోజూ వేసుకోవాలి.

బ్రెయిల్ ప్రపంచానికే వెలుగు చూపించారు



బ్రెయిల్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కృష్ణవేణి తదితరులు

విజయనగరం టౌన్: ప్రపంచానికే వెలుగును ప్రసాదించిన లూయి బ్రెయిల్ ఆదర్శప్రాయుడని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణవేణి పేర్కొన్నారు. స్థానిక పూల్‌బాగ్‌లో ఉన్న ప్రభుత్వ అంధుల పాఠశాలలో లూయి బ్రెయిల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆమె బ్రెయిల్‌కు నివాళులు అర్పించారు. తర్వాత బ్రెయిల్ తీర్చిదిద్దిన బ్రెయిలీ లిపి కారణంగా ఎందరో అందులు జీవితాలను నిలబెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అందులకు అందిస్తున్న రాయితీలను వినియోగించుకుని ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు కె.జీవన్‌బాబు మాట్లాడుతూ చూపు లేకపోతే ఉండే బాధను అనుభవించిన బ్రెయిల్ తర్వాత ఒక కోడ్ భాషను రూపొందించినట్లు పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని స్మరించుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. అంధులు పాడిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురుకు సన్మానాలు చేశారు. కార్యక్రమంలో మాచేపల్లి ఆశాజ్యోతి, సామాజిక వేత్త పివి.నర్సింహరాజు, లెప్రసీ క్రియేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తాలాడ దీప్తి తదితరులు పాల్గొన్నారు. అయితే కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనాలు సరిపడా లేకపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన అంధ విద్యార్థులు ఆకలితో అలమటించారు. దీంతో చేసేది లేక ఉపాధ్యాయులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల పోరాటానికి మద్దతు



కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పోరాటానికి మద్దతు తెలుపుతున్న బికెవి ప్రసాద్

విజయనగరం మున్సిపాలిటీ: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బికెవి.ప్రసాద్ తెలిపారు. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమానికి మద్దతు తెలపాలంటూ వివిధ సంఘాల నాయకులను కలిశారు. అనంతరం బివికె మాట్లాడుతూ చంద్రబాబు సర్కారు ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లుగా నిర్లక్ష్యం వహించటం సరికాదన్నారు. రాష్ట్రంలో సుమారు 20 వేల మంది గత 18 ఏళ్లుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి.సంతోష్‌కుమార్, విశ్రీనివాసరావు, ఎన్.రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు అస్వస్థత



ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు

పార్వతీపురం/సీతానగరం: సీతానగరం మండలం జోగింపేటలోని గిరిజన ప్రతిభా విద్యాలయం (స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్) విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు నీళ్లు తాగడమే వారి అస్వస్థతకు కారణమని తెలుస్తోంది. ఈ ప్లాంట్‌లో నీటి శుద్ధి కోసం వాడే రసాయనాన్ని ఎక్కువ శాతంలో కలపడం, వాటిని విద్యార్థులు తాగడంతో వాంతులు, విరేచనాలు, జ్వరం బారిన విద్యార్థులు పడ్డారు. డి.గౌరీశంకర్రావు, వి.చంద్రశేఖర్, సిహెచ్.సాయికృష్ణ, పి.శివశంకర్ అనే విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి గోపీకృష్ణ హాస్టల్‌లోనే వైద్యసాయం అందిస్తున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న మహేంద్రవర్మ 5 రోజులుగా జ్వరంతో బాధపడుతూ పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. 8వ తరగతి చదువుతున్న జయంత్, ఉదయకిరణ్ అనే విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడుతూ పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయ్‌కిరణ్ గురువారం ఉదయం డిస్చార్జి అయ్యారు.

ఉండా.. లేదా..!



- పౌరసరఫరాల శాఖ ప్రాధాన్యం తగ్గింపు
- తనిఖీలు మరిచిన అధికారులు

విజయనగరం గంటస్తంభం: పౌరసరఫరాల శాఖ ఉందా? లేదా? అన్నట్లుంది జిల్లాలో ప్రస్తుత పరిస్థితి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆ శాఖ ప్రస్తుతం నిస్తేజంలో ఉంది. ఇందుకు ప్రభుత్వ వైఖరి ఒక కారణమైతే... ఆశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం మరో కారణం. దీంతో ఆ శాఖ గురించి ప్రస్తుతం ఎక్కడా చర్చ లేకుండా పోతోంది. ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు పంపిణీ, ధరలు, లోపాలు, అక్రమాలు పర్యవేక్షించాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖదే. దీంతో మొన్నటివరకు ఈ శాఖ ఎంతో కీలకంగా వ్యవరించేది. డిప్యూటేషన్‌పై ఈశాఖకు రావడానికి రెవెన్యూ ఉద్యోగులు పైరవీలు చేసుకుని మరీ వచ్చేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. ఆశాఖకు డిప్యూటేషన్‌పై వచ్చేందుకు ఆసక్తి చూపని పరిస్థితి ఉంది.

పలచన చేసిన ప్రభుత్వం

ఈ శాఖ ప్రస్తుతం అధ్వానంగా తయారు కావడానికి ప్రభుత్వ విధానాలు కొంత కారణం. ఇంతకుముందు నిత్యవసర సరుకులు అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించి ఎఫ్‌జీఎల్ లైసెన్స్ ఈ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు పొందాల్సి వచ్చేది. ఇప్పుడు లైసెన్స్ సరళితరం చేయడంతో పెద్దగా ఈ కార్యాలయానికి ఎవరూ రావడం లేదు. అలాగే ధాన్యం కొనుగోలులో ఈ శాఖ ఒకప్పుడు అంత్యంత కీలకంగా ఉండేది. తాజాగా ధాన్యం కొనుగోళ్లు కూడా మిల్లర్లకు అప్పగించడంతో ఈ శాఖాధికారులకు పనే లేకుండా పోయింది. మరోవైపు పేదలకు ఇచ్చే సరుకుల సంఖ్యను కూడా తగ్గించింది. కిందట నెల వరకు బియ్యం మాత్రమే ఇవ్వగా ఈ నెల నుంచి పంచదార ఇస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు ఎడెనిమిది సరుకులు ఇవ్వడంతో పని ఎక్కువగా ఉండేది. ఇవన్నీ పక్కన పెడితే ఉన్న పని చేసేందుకైనా ఆ శాఖకు ప్రస్తుతం జిల్లా అధికారి లేరు. డీఎస్‌ఓ టి.శాంతకుమారి ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఇంతవరకు ప్రభుత్వం ఎవరినీ నియమించ లేదు. దీంతో నడిపించే వారు లేక శాఖ చతికిలబడింది.

పట్టించుకోని అధికారులు

ప్రభుత్వ పరంగా ఎంత ప్రాధాన్యత తగ్గినా ఆ శాఖాధికారులకు చేయడానికి పని ఉంది. నిత్యావసరాలకు సంబంధించి అనేక పనులున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పేదలకు సరఫరా చేస్తున్న బియ్యం ప్రతి నెలా పక్కదారి పడుతున్నాయి. జిల్లాలో మూడు నెలల్లో విజిలెన్స్, పోలీసు అధికారులు దాడులు జరిపి పదికి పైగా కేసులు నమోదు చేశారు. కానీ పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఒకటి, రెండు కేసులు కూడా నమోదు చేయలేదు. ఇక ధాన్యం కొనుగోలులో భారీస్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయి. అడుగడుగునా నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారు. డీఎస్‌ఓ, ఏఎస్‌ఓ, సీఎస్‌డీటీలు ఇంతవరకు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. మరోవైపు ధరల పెరుగుదలకు అడ్డే లేదు. నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా ఎవ్వరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. అయినా ఒక్క అధికారీ తనిఖీకి వెళ్లరు. మూడు నెలల్లో నామమాత్రపు తనిఖీలు కూడా జిల్లాలో జరగకపోవడం ఇందుకు నిదర్శనం. దీంతో వారి వైఫల్యం ఆ శాఖకు ఉన్న ప్రతిష్టను దిగజార్చుతోందని చెప్పక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఆశాఖ అడ్రస్ అడగాల్సిన పరిస్థితి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

రేషన్ కార్డులను రద్దు చేసిన ఘనత టీడీపీదే..

- ఎమ్మెల్యే రాజన్నదొర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

సాలూరురూరల్ (పాచిపెంట): సమస్యలు పరిష్కరించనప్పుడే జన్మభూమి సభలు ఎందుకు నిర్వహిస్తున్నారో టీడీపీ నాయకులు చెప్పాలని ఎమ్మెల్యే పి. రాజన్నదొర డిమాండ్ చేశారు. సుమారు ఎనిమిది లక్షల రేషన్‌కార్డులను రద్దు చేసిన ఘనత టీడీపీకే దక్కిందని ఎద్దేవా చేశారు. పాచిపెంట మండలం పద్మాపురంలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి – మా ఊరు' సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాక్షాత్తూ ముఖ్యమంత్రే ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూడడం సిగ్గుచేటన్నారు. పులివెందులలో నిర్వహించిన జన్మభూమి సభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతుండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇతర నాయకులు మైక్ లాక్కోవడం ప్రభుత్వ నిరంకుశత్వ పాలనకు నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన జెడ్పీ సమావేశంలో గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించాడన్నారు. ఆంధ్రాలోని 13 జిల్లాలకు సంబంధించి సుమారు 41 లక్షల పింఛన్లు, సుమారు 50 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌కే దక్కుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 40 రకాల సరుకులు పంపిణీ చేయగా, ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తోందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గొంతు నొక్కాలని చూస్తే సహించం

- ఇదే చివరి జన్మభూమి సభ
- వైఎస్సార్‌సీపీ అరుకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు



సమావేశంలో మాట్లాడుతున్న అరకు పార్లమెంటరీ అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు

పార్వతీపురం: తెలుగు దేశం పార్టీకి ఇదే చివరి జన్మభూమి అవుతుందని వైఎస్సార్‌సీపీ అరుకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపాల్టీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జన్మభూమి సభలు కేవలం పార్టీ కార్యక్రమాల్లా జరుగుతున్నాయే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ప్రతిపక్షాల గొంతును నొక్కేస్తున్నారని మండిపడ్డారు. పరిపాలన సక్రమంగా ఉంటే ప్రజలు, ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. ఐదో విడత జన్మభూమిలోకూడా వందల సంఖ్యలో వినతులు వస్తున్నాయంటే పరిపాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. జన్మభూమి కమిటీ సభ్యులు సూచించిన వారికే అధికారులు సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. రేపు ఎన్నికలు వస్తే కాంట్రాక్టర్లు, జన్మభూమి కమిటీ సభ్యులే మీకు ఓట్లేస్తారా అని ప్రశ్నించారు.

ప్రతిపక్షంలో మీరు పోరాడలేదా..?

పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపైన మీరు ప్రభుత్వంపై పోరాడలేదా.. అప్పుడు మీకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదా అని పరీక్షిత్‌రాజు ప్రశ్నించారు. సభల్లో సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రజలు, ప్రతిపక్ష నాయకులను గదమాయించడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు గర్భాపు ఉదయభాను, అలజంగి జోగారావు, పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, చుక్క లక్ష్మం నాయుడు, గొంగాడ లక్ష్మణరావు, కౌన్సిలర్లు ఎస్.శ్రీనివాసరావు, ఏగిరెడ్డి భాస్కరరావు, బోను ఆదినారాయణ, రణభేరి బంగారు నాయుడు, రౌతు సత్యంనాయుడు, పొట్నూరు జయంతి, వారణాశి గున్న, శిగడం భాస్కరరావు, పాత గోవింద, బి. ప్రకాష్, బీఎస్ నాయుడు, గంటేడ శ్రీరాముల నాయుడు, రౌతు వెంకటరమణ, కె. స్వామిబాబు, శెట్టి కృష్ణమూర్తి, కోటిన నాగేశ్వరరావు, బూరి కృష్ణ, నర్సంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇదే ఆఖరి పర్యటన...

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త శ్రీనివాసరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం మున్సిపాలిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జిల్లాలో ఇదే ఆఖరి పర్యటన కావచ్చని వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. జిల్లాకు నూతనంగా మంజూరైన ప్రాజెక్టులు లేవు.. పరిశ్రమలు లేవు.. శంకుస్థాపనలు లేవు.. ప్రారంభించేందుకు నూతన పథకాలు లేవు.. ఈ నేపథ్యంలో జిల్లాకు మరోసారి వస్తున్న చంద్రబాబును సమస్యల పరిష్కారంపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సత్యా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత జన్మభూమిలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మరలా జన్మభూమి పేరుతో బొబ్బిలి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి ప్రజలను మోసం చేయనున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన జన్మభూమిలో పాల్గొన్న చంద్రబాబు గుర్లలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తానని.. జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా మారుస్తానని ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేరలేదన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా జిల్లాకు ప్రకటించిన ప్రభుత్వ వైద్య కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాలేదన్నారు. పేదలకు అవసరమైన ఆరోగ్యశ్రీని సైతం నీరు గార్చారని దుయ్యబట్టారు.

వైఫల్యాలు తేటతెల్లం..

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, దీన్ని బట్టి చూస్తుంటే ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని శ్రీనివాసరావు అన్నారు. బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఓ రైతు రుణమాఫీ కోసం ప్రశ్నిస్తే అధికారులు తెల్లమొహం వేశారని.... వైఎస్సార్ కడప జిల్లాలో గత జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన వినతులు పరిష్కారం కాలేదని చెప్పిన ఎంపీ అవినాష్‌రెడ్డిని సీఎం అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.

చేయని పని చెప్పుకోవడం సిగ్గుచేటు..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, నాటి మంత్రి బొత్స సత్యనారాయణ తోటపల్లి ప్రాజెక్ట్ పనులు 90 శాతం పూర్తి చేయగా, అంతా తామే చేశామని చెప్పుకోవడం టీడీపీ నాయకులకు తగదని శ్రీనివాసరావు హితవు పలికారు. తోటపల్లి నుంచి బొబ్బిలి ప్రాంతంలో ఉన్న 12,400 ఎకరాలకు సాగునీరు ఇస్తామని ప్రభుత్వం 2017 జనవరిలో జీఓ విడుదల చేసినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి..

బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారానని చెబుతున్న మంత్రి సుజయ్ రెండేళ్ల కాలంలో తన నియోజకవర్గాన్ని ఏ మేరకు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 2200 గృహాలు కేటాయిస్తే ఇంతవరకు మంత్రి సుజయ్ దానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను అధికారులకు అందించలేదన్నారు. సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములునాయుడు, పార్టీ జిల్లా నాయకులు పిళ్లా విజయకుమార్, బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పోల అజయ్, యువజన నాయకులు అవనాపు విక్రమ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ గాడు అప్పారావు, పతివాడ సత్యనారాయణ, అల్లు సత్యాజీ పాల్గొన్నారు.

'యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి'

విజయనగరం ఫోర్ట్: యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని జాతీయ యువజన కాంగ్రెస్ ఏపీ ఇన్‌చార్జి వి.వరప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డీసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌లో 18 నుంచి 35 ఏళ్లు కలిగిన యువత సభ్యులుగా చేరాలని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం నాలుగేళ్లుగా పోరాటం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు, రామారావు, విజయచంద్రన్, కుమార్, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకాపు సామాజిక వేదిక భవన నిర్మాణానికి విరాళం



భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న భోగి రమణ

విజయనగరం మున్సిపాలిటీ: తూర్పుకాపు సామాజిక వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్మించనున్న సామాజిక వేదిక భవనానికి వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు భోగి రమణ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకటరమణ, మజ్జి అప్పారావు, పిన్నింటి సూర్యనారాయణలకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గొర్లె వెంకటరమణ మాట్లాడుతూ, తూర్పుకాపు సామాజిక వర్గ ప్రజలంతా ఒక వేదికపై ఉండాలన్న ఆకాంక్షతో నిర్మిస్తున్న భవనానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తూర్పుకాపు సామాజిక వేదిక నాయకులు రొంగలి రామారావు, అంబళ్ల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి - ఒక్క క్షణం
సప్తగిరి - 2 కంట్రీస్
లీలామహల్ - ఎంసీఏ
ఎన్‌సీఎస్ - హలో
న్యూపూర్ణ - హలో
ఆదిత్య - జవాన్
కృష్ణా : జుమాంజి

ఐనాక్స్ :
స్క్రీన్ 1: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
స్క్రీన్ 2: ఒక క్షణం (లవ్ డెస్టినీ)
స్క్రీన్ 3:జుమాంజీ, టైగర్ జిందా హై

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	05	07
ఎన్‌సీఎస్ (224177)	05	07
ఎన్‌వీఆర్ (225810)	05	07
శ్రీనివాస(224301)	05	07

రైతుబజారు ధరలు (గురువారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.25	బంగాళాదుంపలు	రూ.08
వంగ(నలుపు)	రూ.20	అల్లం	రూ.35
టమాటా దేశవాళీ	రూ.11	పచ్చిమిర్చి	రూ.30/38
టమాటా హైబ్రిడ్	రూ. --	వెల్లుల్లి	రూ.36
బెండ	రూ.36	గోరుచిక్కుడు	రూ.22
కాకర	రూ.26	మునక్కాడలు	రూ.65
బీర	రూ.38	కాప్సికమ్	రూ.40
క్యాబేజీ	రూ.20	కీరదోస	రూ.23
పొడుగు చిక్కుడు	రూ.26/30	నక్కదోస	రూ.23
క్యారెట్	రూ.28/35	కంద	రూ.27
దొండ	రూ.26	చామ	రూ.27
బీట్‌రూట్	రూ.30	ఫ్రెంచ్ బీన్స్	రూ.30
ఉల్లిపాయలు	రూ.41	పొటల్స్	రూ.50
		ఆగాకరకాయలు	రూ...

'రామనారాయణం' ఆధ్యాత్మిక, నైతిక విలువల సమాహారం

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన రామానారాయణం నైతిక, ఆధ్యాత్మిక విలువల సమాహారమని టీటీడీ వేద పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ అన్నారు. రామనారాయణం ప్రాజెక్ట్‌ను పూసపాటిరేగ మండలం పసపాం పాఠశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రామనారాయణంలో ఉన్న రామాయణ ఘట్టాల చిత్రాలు, ప్రాముఖ్యతను నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు వివేకానందుని వంటి మహనీయులు, గాంధీజీలాంటి దేశభక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామాయణం, మహాభారతం పురాణ ఇతిహాసాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఆధ్యాత్మిక అంశాలపై విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వేద పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ షణ్ముఖశర్మ, పసుపాం పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, రామనారాయణం ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

రెండు గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు



పినవేమలిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

విజయనగరం రూరల్: మండల పరిధిలోని పినవేమలి, పట్టణ పరిధిలోని ధర్మపురి గ్రామాల్లో మహారాజా అటానమస్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక శిబిరాలు ప్రారంభించారు. పట్టణ పరిధిలోని ధర్మపురిలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–3 ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కౌన్సిలర్ గేదెల ఆదిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛ భారత్, బడీడు పిల్లలను బడికి పంపించడం, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. కార్యక్రమంలో ఎంఆర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి విజయభారతి, ధర్మపురి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.నాగకుమార్, విద్యార్థులు, గ్రామస్తులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

– పినవేమలిలో...

మండలంలోని పినవేమలిలో జరిగిన శిబిరానికి సర్పంచ్ సైలాడ రాధికారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్‌ఐసీ క్లాస్ -1 ఆఫీసర్స్ సంఘ దినోత్సవం

విజయనగరంఅర్బన్: ఎల్‌ఐసీ క్లాస్–1 ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సం గురువారం స్థానిక ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు వివిధ వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ విజయనగరం బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జి.సాయిప్రసాద్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ చిట్టిబాబు, బ్రాంచ్ అధికారులు భాస్కరరావు, అచ్యుతవల్లి, రజనీకుమార్, అరుణకుమార్, ఎల్‌ఐసీ ఉద్యోగుల సంఘ కార్యదర్శి సిద్ధార్థ్, ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘ కార్యదర్శి ఎస్.సూరినాయుడు, తిరుపతినాయుడు, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.



మూగ, చెవిటి విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేస్తున్న ఎల్‌ఐసీ క్లాస్–1 ఆఫీసర్స్ సంఘ ప్రతినిధులు

చిరస్మరణీయుడు లూయీ బ్రెయిలీ

విజయనగరం టౌన్: అంధులకు ప్రత్యేకమైన లిపిని రూపొందించడం ద్వారా లూయీ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించారని ద్వారకామయి అంధుల పాఠశాల వ్యవస్థాపకుడు మాచేపల్లి రవికుమార్ తెలిపారు.

గురువారం స్థానిక కుసుమహరనాథ్ క్షేత్రంలో ఉన్న ద్వారాకామయి అంధుల పాఠశాలలో బ్రెయిలీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

భగవద్గీత పఠన పోటీలను విజయవంతం చేయాలి

విజయనగరం టౌన్: పట్టణంలోని మహారాజా సంస్కృత కళాశాలలో ఈ నెల 7న నిర్వహించనున్న భగవద్గీత పఠన పోటీలను విజయవంతం చేయాలని కళాశాల అధ్యక్షురాలు పెన్మెత్స స్వప్నహైందవి కోరారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు. కళాజగతి సంస్థ కార్యనిర్వాహకురాలు భోగరాజు సూర్యలక్ష్మి మాట్లాడుతూ, ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు మూడు విభాగాలుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ విద్యార్థికీ ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. వివరాలకు 87906 07303 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి నేడు

విజయనగరం రూరల్: మండలంలోని కోరుకొండ, కోరుకొండపాలెం గ్రామాల్లో జన్మభూమి– మా ఊరు కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం. శ్రీరామ్మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్నవారికి అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, మండల శాఖ అధికారులు హాజరుకావాలని కోరారు.

పర్యవేక్షణ లేకే ప్రమాదాలు

విజయనగరంఅర్బన్: ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ ఆరోపించింది. జిల్లాలోని పార్వతీపురంలో ఒక పాఠశాలలో జరిగిన ప్రమాద సంఘటనపై గురువారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, పార్వతీపురంలోనే కాకుండా రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో కూడా కనీస సదుపాయాలు లేవన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బంకురు జోగినాయుడు, అధ్యక్షుడు బుఖారిబాబు, రాష్ట్ర అకడమిక్ సభ్యులు నల్లా బాలకృష్ణారావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మద్రాపు మహేష్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

విజయనగరం టౌన్: శివాలయం వీధిలో ఉన్న ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆలయ ఈఓ బీఎల్ నగేష్ కోరారు. ఆలయంలో గోడలు పూర్తిగా మసకబారిన నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖలో సహాయ సంక్షేమాధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన మీసాల శంకరరావు తన సొంత నిధులతో రంగులు వేయిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం పనులు పరిశీలించిన ఈఓ నగేష్ మాట్లాడుతూ, దాతలు సహకరిస్తే ఆలయం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

విజయనగరం టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలమని గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మొయిద నారాయణరావు తెలిపారు. గురువారం స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేలా తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అనంతరం 'చిన్న మనవి' పేరుతో ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula

The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$


- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC =

$$=\sqrt{s(s-a)(s-b)(s-c)} \quad \text{where } s=\frac{a+b+c}{2}$$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. } (0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. }\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. } 2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం
8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్
9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758 3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్
27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్ఫిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్షోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్షోవ్
    2) థియొడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?




నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.


పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలపండి రంగులు వేయండి






ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

'స్వచ్ఛ'మైన శిల్పం



సైకత శిల్పం



బాలాజీ వరప్రసాద్

స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రూపొందించిన సైకత శిల్పం ఆకట్టుకుంటోంది. విజయనగరం కోట ప్రాంతంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మభూమి, మా ఊరు, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సైకత శిల్పం కనువిందు చేస్తోంది. విజయవాడకు చెందిన సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్ దీన్ని రూపొందించారు.

ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

సంతకు సంక్రాంతులు



కిటకిటలాడుతున్న వారపు సంత



సంతకు తీసుకొచ్చిన మేకపోతు, గొర్రెపోతు



కోళ్ల అమ్మకం

- పోటెత్తిన వారపు సంత
- రాజమండ్రి నుంచి వ్యాపారుల రాక
- భారీగా పెరిగిన గొర్రెలు, కోళ్ల ధర

పార్వతీపురం: పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన వారపు సంతకు వ్యాపారులు పోటెత్తారు. గత వారంతో పోల్చుకుంటే ఈ వారం వారపుసంత కిక్కిరిసింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారుల తాకిడితో అమాంతం ధరలు పెరిగిపోయాయి. వ్యాపారుల మధ్య పోటీ, సంక్రాంతి పండగ ఉండటంతో గొర్రెలు భారీ ధర పలికాయి. గత వారం కంటే ఈ వారం ఒక్కొక్క గొర్రెపై అదనంగా రూ.1000 వరకు పెరిగింది. దీంతో స్థానిక వ్యాపారులు ఇరకాటంలో పడ్డారు.

ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులతో పోటీపడి కొనుగోలు చేయలేకపోయారు. సంత ప్రారంభమైన రెండు గంటల్లోపే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు గొర్రెలు కొనుగోలు చేసి వెళ్లిపోగా స్థానిక వ్యాపారులు మాత్రం కొనాలా వద్దా అన్న సందిగ్ధంలో పడిపోయారు.

కోళ్ల ధరకు రెక్కలు

గత వారంతో పోల్చుకుంటే ఈ వారం కోళ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. సంక్రాంతి ముందు మరో సంత జరగనుంది. ఆ సంతలో ఇంకా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. దీంతో అప్పుడు కొనేకంటే ఇప్పుడే కొనడం మంచిదని భావించి ధర ఎక్కువైనా నచ్చిన రకాలను ఎంచుకొని కొనుగోలు చేస్తున్నారు. గత వారం కేజీ కోడి రూ.300 పలకగా ఈ వారం రూ.400 పలికింది.

దడ పుట్టిస్తున్న ధరలు



గత వారంతో పోల్చుకుంటే ఈ వారం ధరలు భాగా పెరిగాయి. ఒక్కొక్క గొర్రె రూ.1000 నుంచి రూ.1500 అదనంగా పలుకుతుంది. ఒక వేళ సాహసం చేసి కొనుగోలు చేసినా వీటిని మాంసం రూపంలో అమ్మగలమా అనే సందేహం కలుగుతోంది. ఇది వరకు కేజీ మాంసం ధర రూ.500కు విక్రయిస్తుండగా ఇకపై రూ.600కు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. – షేక్ బాబ్జీ, వ్యాపారి

గిట్టుబాటు అయ్యింది



గత వారంతో పోల్చుకుంటే ఈ వారం మంచి గిట్టుబాటు ధర లభించింది. ప్రతి సంతకు గొర్రెలు తీసుకొస్తుంటాను. ఉదయం 7గంటలకు మార్కెట్‌కు వస్తే మధ్యాహ్నం 12గంటల వరకు కొనుగోలుదారుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. ఈ వారం ఐదు మేకలను తీసుకొని వస్తే గంటలోనే మేకలు అమ్ముడయ్యాయి. ఒక్కొక్క మేకపై రూ.1000 వరకు అదనపు ధర లభించింది. – గంగులు, బందలుప్పి

ఔరా సొర!



మూడడుగులకు పైగా పెరిగిన కాయలను కోసిన విద్యార్థినులు

సొరకాయలు మహా అయితే రెండు అడుగులో.. లేదా రెండున్నర అడుగులో పొడవుంటాయి. కానీ కొత్తవలస గిరిజన ఆశ్రమ పాఠశాల కిచెన్ గార్డెన్‌లో వేసిన పాదు ఏకంగా 3 అడుగులకు పైగా పెరిగిన కాయల్ని కాస్తోంది. పాఠశాల సంరక్షణాధికారిణి సంధ్య పర్యవేక్షణలో విద్యార్థినులు మొక్కల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. నాటిన హైబ్రిడ్ రకం విత్తనాలతో పొడవైన కాయలు కాస్తుంటే చూడ ముచ్చటగా ఉందని సంధ్య తెలిపారు. పాఠశాల ఆవరణలో ముల్లంగి, వంగ, గోంగూర, మొక్కజొన్న తదితర మొక్కలను కూడా నాటారు. –సాలూరు

చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో భరత్‌చంద్



ప్రజాగాయకుడు జయరాజ్ నుంచి అవార్డు అందుకుంటున్న భరత్ చంద్ర

విజయనగరం టౌన్: బాలమేధావిగా పేరుగాంచిన కోరాడ భరత్ చంద్ర తాజాగా చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడు. భరత్ తల్లిదండ్రులు కోరాడ రమణ, హేమలత గురువారం విలేకరులతో మాట్లాడుతూ గతేడాది నవంబర్‌లో చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆన్‌లైన్ ద్వారా భరత్‌ను ఇంటర్వ్యూ చేశారన్నారు. అందులో తమ కుమారుడు చెప్పిన సమాధానాలకు రికార్డు ప్రతినిధులు ఎంతగానో మెచ్చుకుని వారి రికార్డ్స్‌లో స్థానం కల్పించారన్నారు. విశాఖ కృష్ణా కళాశాలలో ఇటీవల జరిగిన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రజాగాయకుడు జయరాజ్, కళాశాల ప్రిన్సిపల్ నుంచి అవార్డును తీసుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా భరత్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

జిల్లాస్థాయి స్పెల్ బీ పోటీల విజేతలు

తరగతి	విన్నర్స్	రన్నర్స్
3వ తరగతి	బి.శ్రీవల్లి	ఎ.కావేరి
4వ తరగతి	ఎం.అంబిక	ఆర్.షర్మిల
5వ తరగతి	బి.రమాదేవి	ఎ.బాలు
6వ తరగతి	ఎంసీహెచ్ మాధవీలత	ఎస్.మరీన్యా
7వ తరగతి	ఎం.గొల్లమ్మ	జి.అనిల్‌కుమార్
8వ తరగతి	సిహెచ్.నాగేంద్ర	టి.గాయత్రి
9వ తరగతి	కె.విద్యాసాగర్	ఎం.నితిన్



విజేతలుగా నిలిచిన విద్యార్థులు

సీతానగరం: గిరిజన గురుకులాల విద్యార్థుల్లో ఆంగ్ల ప్రావీణ్యాన్ని పెంచడానికి గిరిజన సంక్షేమ శాఖ స్పెల్ బి పోటీలను నిర్వహిస్తోందని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇ.లక్ష్మన్నాయుడు అన్నారు. జోగింపేట గిరిజన గురుకుల విద్యాలయంలో గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల కార్యదర్శి దేవర వాసు ఆదేశాలతో జిల్లాస్థాయి స్పెల్ బి పోటీలను నిర్వహించారు. జిల్లాలోని గిరిజన పాఠశాలల్లో చదువుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులను సబ్‌జూనియర్స్‌గా, 6, 7వ తరగతుల విద్యార్థులను జూనియర్స్‌గా, 8,9 తరగతుల విద్యార్థులను సీనియర్స్‌గా విభజించామన్నారు. ప్రతి పాఠశాల నుంచి 3 నుంచి 9 వరకూ ప్రతి తరగతి నుంచి ఎంపిక చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 6 విద్యాలయాల నుంచి ఎంపికైన 58 మంది విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు బలగ సింహాచలం నాయుడు, బీఎస్ఆర్ నాయుడు, బీవై నాయుడు, ఇతర విద్యాలయాల నుంచి ఆంగ్ల అధ్యాపకులు పాల్గొన్నారు.

గుజరాత్‌ను ఊరిస్తున్న విజయం

- లక్ష్యం 67 పరుగులే
- నేటితో ముగియనున్న కుచ్ బెహర్ క్రికెట్ టోర్నీ

విజయనగరం మున్సిపాలిటీ: కుచ్ బెహర్ అండర్–19 క్రికెట్ టోర్నీ చివరి మ్యాచ్‌లో గుజరాత్ జట్టును విజయం ఊరిస్తోంది. డెంకాడ మండలం చింతలవలసలోని డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ స్టేడియం ఆవరణలో మూడు రోజులుగా ఆంధ్రతో జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజు గురువారం పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. 123 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 268 పరుగుల ఓవర్ నైట్ స్కోరు వద్ద మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ జట్టు మొత్తం 143.3 ఓవర్లలో 318 పరుగులకు ఆలౌట్ అయ్యారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 65.5 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాల్సిన గుజరాత్ కేవలం 67 పరుగుల లక్ష్యానికి చేరువ కావలసి ఉంది. మ్యాచ్‌ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పీవీ దేవవర్మ, నార్త్‌జోన్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జీవీ సన్యాసిరాజు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వాసుదేవరాజు, స్టేడియం అడ్మినిస్ట్రేషన్ అధికారి జె.త్రినాథ రెడ్డి పర్యవేక్షించారు.

చిన్నబోయిన చైతన్యం



ఓడీఎఫ్ చైతన్య రాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



మరుగుదొడ్లు లేని శాంతినగర్ మండల పరిషత్ పాఠశాల

పాఠశాలకు మరుగుదొడ్లు లేవు. కట్టించమని విద్యార్థులు మొరపెట్టుకున్నా వినలేదు. కానీ ఓడీఎఫ్ చైతన్య ర్యాలీకి వాళ్లే అవసరమయ్యారు. 39వ వార్డు పరిధిలోని శాంతినగర్ మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో మరుగుదొడ్లు లేవు. పాఠశాలలో 40 మంది విద్యార్థులు రోజూ ఆరుబయటే మలమూత్ర విసర్జన చేస్తారు. ఇద్దరు ఉపాధ్యాయినులు సమీప బంధువుల ఇళ్లకు వెళ్తారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం ఓడీఎఫ్ ర్యాలీని మాత్రం విద్యార్థులతో నిర్వహించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోయినా.. వాటి నిర్మాణంపై చైతన్యం కలిగించే ర్యాలీలో విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేశారు. –విజయనగరం అర్బన్

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.



• నీవెంటే

పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం



• కోలాహలం

పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..



'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం